# సమస్యలను త్వరగా పరిష్కరించండి

**ఆదోని-నవభూమి :**ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సూచించారు. సోమవారం కార్యలయంలో పబ్లిక్ గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిని మండలం లోని సంబంధిత శాఖల అధికారులకు పంపుతూ గడువులోపు పరిష్కరించాలని ఆదేశించారు.మండలాల నుంచి వచ్చిన సమస్యల్లో కొన్ని...తన భర్త మూకప్ప, 2023లో మరణించారని, వితంతు పెన్షన్ మంజూరు చేయాలని హొళగుందకు చెందిన మారెమ్మ అర్జీ ఇచ్చారు.తమ కాలనీ సమీపంలోని నీటి కుంటల్లో చేపల పెంపకానికి అనుమతి ఇవ్వాలని ఆదోని మండలం విజయనగర్ కాలనీకి చెందిన మత్స్యకారులు ప్రకాష్, శేఖర్, హుసేని, వీరేష్ అర్జీ సమర్పించుకున్నారు.తమ గ్రామంలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని, సరి చేయించాలని ఆదోని మండలం 104-బసాపురం గ్రామానికి చెందిన తిమ్మప్ప అర్జీ సమర్పించుకున్నారు.తనకు కల్లుబావి గ్రామ సర్వే నెం. 185లో 0.51 సెంట్ల భూమి ఉందని, ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని ఆదోనికి చెందిన ఈరన్న అర్జీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏవో వసుంధర, సర్వేయర్ వేణుసూర్య, డీఎల్‌డీవో రమణరెడ్డి, జలవనరుల డీఈ షఫీవుల్లా, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చేతన్ ప్రియ, ఆర్టీసీ డీఎం మహమ్మద్ రఫీ, డిప్యూటీ డీఎంహెచ్‌వో సత్యవతి, ఆర్అండ్‌బీ డీఈ వెంకటేశ్వర్లు, డీటీ వలిబాషా, గుండాల నాయక్ పాల్గొన్నారు



# చల్ల చింతలపూడిలో ముగిసిన హనుమాన్ జయంతి వేడుకలు


### కోలాటం భజనలతో హోరెత్తిన చల్ల చింతలపూడి గ్రామం వందలాదిమందికి భారీ అన్నదానం





**దెందులూరు మే 27 నవభూమి :**హనుమాన్ జయంతి సందర్భంగా దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలోని గౌడపేట లో ఉన్న అభయాంజనేయ స్వామి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. హనుమాన్ జయంతి పురస్కరించుకుని ఆలయం వద్ద గ్రామస్తులు భజనలు భారీ కోలాటం నిర్వహించారు. అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించి చల్ల చింతలపూడి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. చల్లచింతలపూడి గ్రామంతో పాటు భక్తులు పెద్ద ఎత్తున ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లింగపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా గరిమళ్ల చలపతిరావు ఏకగ్రీవ ఎన్నిక



**దెందులూరు మే 27 నవభూమి :**తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమానికి చింతలపూడి నియోజకవర్గంలో పార్టీ మరింత క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ బాబు ఆదేశాలతో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత. రెండవసారి లింగపాలెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గరిమళ్ల చలపతిరావు అన్నారు. ఏలూరు జిల్లా....చింతలపూడి నియోజకవర్గం, లిలింగపాలెం మండల పార్టీ అధ్యక్షులుగా నూతనం గా ఎన్నికైన శ్రీ గరిమళ్ళ. చలపతి రావు కు చింతలపూడి శాసనసభ్యులు రోషన్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. మనలోనే పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు నూతనంగా ఎంపికైన చలపతిరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

# కడప మహానాడులో దెందులూరు టిడిపి నేతలు



**దెందులూరు మే 27 నవభూమి :**తెలుగుదేశం పార్టీకి పండుగ వాతావరణంలా ఉన్న మహానాడు కడపలో జరుగుతున్న నేపథ్యంలో దెందులూరు మండలం దెందులూరు నియోజకవర్గం నుంచి టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. చల్ల చింతలపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ కార్యదర్శి దెందులూరు మండల మాజీ వైస్ ఎంపీపీ నాగన్న బోయిన సత్యనారాయణ, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుసునూరి వెంకట సత్య వరప్రసాద్, చల్ల చింతలపూడి గ్రామం మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు, పుసులూరి యుగంధర్, తోపాటు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమన రాము గౌడ్ , ముప్పవరం గ్రామం మాజీ సర్పంచ్ కుచ్చర్ల పాటేశ్వరరావు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహానాడులో సందడి చేశారు.

# పోతునూరు గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో కడప మహానాడుకు తెలుగు తమ్ముళ్లు

**దెందులూరు మే 27 నవభూమి :**కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకు తెలుగు యువత నాయకులు కదం తొక్కారు.దెందులూరు నియోజకవర్గం పోతునూరు నుంచి కడపలో జరగనున్న మహానాడుకి గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ నున్న లక్ష్మణరావు ,సెక్రటరీ తోట సురేష్ ,క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు, ఉండ్రాజవరం యూనిటీ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్,చవల శివ గంజి సురేష్ నిట్ట తంబీ దిగుటి.ప్రసాద్ కమ్మిల .జయరాజు బుద్ధ. సాంబ బుర్ల. రామకృష్ణ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహానాడు కి పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు.



## గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలు

# ప్రతి ఒక్కరు గ్రంథాలయాలు వినియోగించుకోవాలి

● పెదపాడు గ్రంథాలయ పాలకుడు జాన్ బాబు






**దెందులూరు మే 27 నవభూమి :**ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గ్రంథలయాలను వినియోగించుకోవాలని గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలని పెదపాడు గ్రంథాలయ శాఖ గ్రంథ పాలకుడు దుక్కిపోగు జాన్ బాబు అన్నారు. మంగళవారం పెదపాడు శాఖా గ్రంథాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ స్థానిక శ్రీకృష్ణ గురుకులం ఇంగ్లీష్ మీడియం స్కూల్ హెడ్మాస్టర్ రామాల బెంజిమెన్ గారు ముందుగా జనరల్ నాలెడ్జ్ కు సంబంధించిన విషయాలు చెప్పి అందులో కొన్ని ప్రశ్నలు అడగడం జరిగినది. ఈరోజు" కందుకూరి వీరేశలింగం పంతులు "గారి వర్ధంతి సందర్భంగా వారికి నివాళులర్పించి వారి జీవిత చరిత్రను తెలియపరచి, ఈయన ది:16/04/1848లో రాజమండ్రిలో జన్మించినారు, ది:27/05/1919లో చెన్నైలో మరణించినారు ఈయన గొప్ప సంఘసంస్కర్త,బహుముఖ ప్రజ్ఞాశాలి, సాహితీ వ్యాసారంగంలో ఎక్కువగా కృషి చేశాడు. తెలుగు జాతికి నవయుగ వైతాళికుడు,గద్దె తిక్కన- రావు బహుదూర్ అనే బిరుదాంకితులు, వీరేశలింగం గారు స్త్రీ విద్య కై ఉద్యమించి ప్రచారం చేయడమే కాక బాలికల కొరకు పాఠశాలను ప్రారంభించాడు. మగ పిల్లలతో ఆడపిల్లలు కలిసి చదువుకునే సహావిద్యా విధానాన్ని ప్రవేశపెట్టాడు అప్పటి సమాజంలో బాల్యంలోనే ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేసేవారు కాపురాలకు పోకముందే భర్తలు చనిపోయి వితంతువులై అనేక కష్టనష్టాలు ఎదుర్కొనేవారు దీనిని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాలు జరిపించాలని ప్రచారం చేయడమే కాకుండా ఎన్ని కష్టాలు ఎదురైనా ఆచరణలో పెట్టినా మహానుభావుడు అని తెలియజేశారు.అనంతరం పాణ్యం రామశేష శాస్త్రి రచించిన "అనగనగా... యదార్ధ గాధలు "పుస్తకం నుండి "తల్లి ప్రాణం"అనే కథను విద్యార్థులచే చదివించడం, కథలు చెప్పించడం ,పుస్తక సమీక్ష చేయించడం జరిగినది. తరువాత నృత్య శిక్షణలో భాగంగా బాలబాలికల చేత డాన్స్ నేర్పించి వారితో చేయించుట జరిగినది.ఈ కార్యక్రమమునకు 22 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనినారు. ఈ కార్యక్రమం అంతయు గ్రంథాలయ అధికారి శ్రీ దుగ్గిపోగు జాన్ బాబు గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.పాల్గొనిన విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ పంచ్ పెట్టడం జరిగినదని తెలియజేశారు

# జగన్మోహన్ రెడ్డి మాకు కౌంట్ కూడా కాదు

◆ జగన్ ఆల్రెడీ ఒక చచ్చిన పాము..ఎమ్మెల్యే దగ్గుపాటి ◆ 15వేల మంతో బహిరంగ సభకు హాజరవుతామన్న ఎమ్మెల్యే

◆ అనంత నుంచి మహానాడుకు భారీ కాన్వాయ్‌తో బయలుదేరిన దగ్గుపాటి





**అనంతపురం మే 27 నవభూమి :**జగన్మోహన్ రెడ్డి మాకు కౌంట్ కూడా కాదని అతను ఒక చచ్చిన పాము అని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కామెంట్ చేశారు. మంగళవారం నుంచి కడప వేదికగా జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి ఆయన భారీ కాన్వాయతో బయలుదేరారు. అర్బన్ టిడిపి కార్యాలయం నుంచి ఈ ర్యాలీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. జై చంద్రబాబు.. జై నారా లోకేష్ అంటూ కాన్వాయ్ ముందుకు కదిలింది. తొలి రోజు కేవలం కొద్ది మంది ఆహ్వానితులతో మాత్రమే మహానాడుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో కరోనా, ఇతర పరిస్థితులను దృష్ట్యా తాము మహానాడును ఘనంగా నిర్వహించలేకపోయామన్నారు. ఈసారి జగన్ రెడ్డి ఇలాకాలో భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్బన్ నియోజకవర్గం నుంచి 15వేల మందికి తక్కువ కాకుండా ఈ కార్యక్రమంలో పాల్గొంటామన్నారు. బహిరంగ సభకు భారీ స్థాయిలో ఏర్పాట్లు కూడా చేసినట్లు చెప్పారు. కార్యకర్తలకు, నాయకులు ఏ కష్టం వచ్చినా ముందుండే పార్టీ తెలుగుదేశం అన్నారు. ఇటీవల ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సోదరి, బావ ప్రమాదానికి గురైతే.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే స్పందించి స్పెషల్ ఫ్లైట్లు వేశారని గుర్తు చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో కోటి సభ్యత్వాలు చేశామని ఇది ఏ ప్రాంతీయ పార్టీకి లేదన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు ఎప్పటికీ తమ ప్రభుత్వం చేయదని ఆయన స్పష్టం చేశారు. గతంలో సభలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించాలంటే పరదాలు కట్టడం, చెట్లు కొట్టడం వంటివి చేసేవారని అలాంటి అవసరం తమకు లేదన్నారు. మేము ఏ కార్యక్రమం చేసినా బహిరంగంగా ప్రజల మధ్యనే చేస్తున్నామన్నారు. జగన్ రెడ్డిని టార్గెట్ చేయాల్సిన అవసరం తమకు లేదని ఆయనకంత సీన్ కూడా లేదని దగ్గుపాటి అన్నారు. తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటన్నదే మహానాడు ద్వారా మరోసారి చూపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# నా తెలుగు కుటుంబం రాష్ట్ర భవిష్యత్తు మారుస్తుంది

◆ నారా లోకేష్ ఆలోచనలు ఆరు శాసనాల్లో స్పష్టంగా తెలిపారు ◆ మార్పు దిశగా నారా లోకేష్ తొలి అడుగు వేశారు





**అనంతపురం మే 27 నవభూమి :**ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అడుగులు వేస్తున్నారని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మహానాడు వేదికగా నారా లోకేష్ ప్రకటించిన ఇది నా తెలుగు కుటుంబం పై ఆయన స్పందించారు. కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, మంత్రులు, సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సిలు, టిడిపి నాయకులతో కలిసి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా అనంతపురం స్టాల్ నందు తన సభ్యత్వ కార్డును నమోదు చేసుకుని కిట్ అందుకొని మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగుప్రజల కోసమే తెలుగుదేశం పార్టీ పుట్టిందని ఆ రోజు ఎన్టీఆర్ దగ్గర నుంచి మా పార్టీ అధినేత చంద్రబాబు, ఇప్పుడు నారా లోకేష్ కూడా అదే సిద్ధాంతంతో పని చేస్తున్నారన్నారు. అయితే మారుతున్న కాలానికి అణుగుణంగా పార్టీ ప్రాథమిక సిద్ధాంతాలకు ఏమాత్రం ఆటంకం కల్గించకుండా ప్రజలకు మెరుగైన సేవలందించాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే నారా లోకేష్ నా తెలుగు కుటుంబం పేరుతో ఆరు శాసనాలను ప్రటించారన్నారు. ఇది మార్పు దిశగా వేసిన తొలి అడుగు అన్నారు. తెలుగు జాతి విశ్వ ఖ్యాతి, పేదల సేవలో- సోషల్ రీఇంజినీరింగ్, స్త్రీ శక్తి, అన్నదాతకు అండగా, యువగళం, కార్యకర్తే అధినేత ఈ ఆరు శాసనాలు రాష్ట్ర భవిష్యత్ ను మార్చనున్నాయన్నారు. యువగళం పాదయాత్రలో ఎన్నో రోజుల పాటు ప్రజల మధ్య ఉండి తెలుసుకున్న అంశాల ఆధారంగా.. వారికి ఏం చేస్తే బాగుంటుందన్నది ఆలోచించి వీటిని తీసుకొచ్చారన్నారు. ఇప్పటికే కార్యకర్తల సంక్షేమం కోసం 5లక్షల ఇన్సూరెన్స్ వంటి తీసుకొచ్చారన్నారు. కార్యకర్తలు లేనిదే పార్టీ లేదన్న ఉద్దేశ్యంతోనే వారికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ..కార్యకర్తలే అధినేత అన్నది తీసుకొచ్చారన్నారు. ఓ వైపు రాష్ట్ర ప్రజల అభ్యున్నతితో పాటు కార్యకర్తల గురించి కూడా అంతే చిత్తశుద్ధితో ఆలోచిస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# ఉపాధి హామీ శ్రామికులు భిక్షాటన



**మాడుగుల మే 27 నవభూమి :**ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలని శ్రామికులు భిక్షాటన కార్యాక్రమం చేపట్టారు. మంగళవారం దేవరాపల్లి నందిపల్లి కోత్తపల్లి శ్రీరాపురం గ్రామాల్లో ఉపాధి శ్రామికులతో పని ప్రదేశాల్లో సమావేశాలు ఏర్పాటు చేసిన అనంతరం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అమలు అస్తవ్యస్తంగా మారిందని దుయ్య బట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా.27 లక్షల శ్రామికుల కుటుంబాలకు రూ.8500 కోట్ల మేర కూలీ డబ్బులు బకాయిలుండటంతో పేదలు ఆకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ పథకం కింద పని చేసే దాదాపు 15 వేల మంది ఉద్యోగులు,సిబ్బంది మూడు నెలలుగా వేతనాలు అందక విలవిల్లాడిపోతున్నారని తెలిపారు.గ్రామాల్లో వ్యవసాయ పనులు దొరకని ప్రస్తుత వేసవి రోజుల్లో ఉపాధి హామీ పథకం పై ఆధారపడి జీవించే పేదల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. నిబంధనల ప్రకారం ఉపాధి హామీ పథకం పనుల్లో పని చేసే శ్రామికులకు 15 రోజుల లోపే వారి పనికి సంబంధించిన కూలీ డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని అయితే, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 27 లక్షల పేద కుటుంబాలకు సంబంధించిన 39 లక్షల మంది పేదలకు మార్చి 20 నుండి పది నెలలుగా చేసిన శ్రామికులకు కూలీ డబ్బులు చెల్లించ లేదని తెలిపారు.ఇలాగైతే ఎలా బ్రతకాలంటు కూలీలు అడుక్కుతింటున్నారని తెలిపారు. మరోవైపు మెటీరియల్ కేటగిరిలో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, తదితర పనులు చేసిన వారికి రూ.3000 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని అధికార వర్గాలే పేర్కొన్నాయని తెలిపారు.మరోవైపు ఉపాధి హామీ పథకం కార్యక్రమాల పర్యవేక్షణకు మండల కంప్యూటర్ సెంటర్ల (ఎంసీసీ) లో పని చేసే టెక్నికల్ అసిస్టెంట్లు (టీఏ) ఫిల్డ్ అస్టేట్లు మొదలు రాష్ట్ర స్థాయి కార్యాలయంలో పనిచేసే దాదాపు ఏడు వేల మంది వివిధ స్థాయిల ఉద్యోగుల వరకు ఫిబ్రవరి నెల నుండి వేతనం ఇప్పటి వరకు చెల్లించలేదని తెలిపారు. గ్రామ స్థాయిలో ఉపాధి హామీ పథకం పనుల ను నిత్యం పర్యవేక్షించే ఫీల్డ్ అసిస్టెంట్లకు ,రాష్ట్ర స్థాయి గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయంలో పనిచేసే కొన్ని కేటగిరీల ఉద్యోగులు 8 వేల మందికి మార్చి నెల నుంచి వేతనం ఇవ్వలేదన్నారు.మొత్తంగా దాదాపుగా 15 వేల మందికి జీతాలు ఇవ్వక పోవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంతటి దౌర్భగ్యపు పరిస్థితులు మునుపు ఎన్నడు లేవని చేసిన పనులకు వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో అదిక సంఖ్యలో ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఉండ్రాజవరం నుండి పెద్ద ఎత్తున మహానాడుకు వెళ్ళిన తెలుగ తమ్ముళ్లు



**దెందులూరు మే 27 నవభూమి :**తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కడపలో నిర్వహిస్తున్న మహానాడుకు తెలుగు తమ్ముళ్లు కదం తొక్కారు. దెందులూరు నియోజకవర్గం దెందులూరు మండలం పోతునూరు ఉండ్రాజవరం గ్రామాల నుండి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు కడప బయలుదేరి వెళ్లారు. ఉండ్రాజ వరం తెలుగుదేశం పార్టీ నాయకులు యూనిట్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్, తెలుగు యువత నాయకుడు ఎర్నేటి పండు, పోతునూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు, పార్టీ కార్యదర్శి తోట సురేష్ పలువురు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మహానాడులో పాల్గొని సందడి చేశారు.

# కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని





**దెందులూరు మే 27 నవభూమి :**కలియుగ దైవం శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మంగళవారం తెల్లవారుజామున టిడిపి రాష్ట్ర ఫైర్ బ్రాండ్ దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. రాష్ట్రం పాడిపంటలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని కోటమీ ప్రభుత్వం ప్రజలందరికీ మరింత మంచి చేసే విధంగా ఆ దేవుడు సహకారం కూడా అందాలని స్వామివారిని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దర్శించుకుని కోరుకున్నారు. ఆయనతోపాటు దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత, పెదపాడు మాజీ ఎంపీపీ మోరు శ్రావణి దశరథ్, టిడిపి యువ నేత గుత్తా అనిల్, సీతంపేట సహకార సంఘం బ్యాంకు మాజీ అధ్యక్షులు పర్వతనేని రామకృష్ణ, పలువురు టీడీపీ నేతలు చింతమనేని ప్రభాకర్ తో పాటు ఉన్నారు.

# మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ యోగా చేయాలి

### పెదపాడు ప్రాజెక్టు ఏసిడిపిఓ సునీల్ రాజశేఖర్




**దెందులూరు మే 27 నవభూమి :**ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా తగనంత వ్యాయామం చేస్తూ ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ యోగా చేయాలని పెదపాడు అంగన్వాడీ ప్రాజెక్ట్ ఏసిడిపిఓఎం సునీల్ రాజశేఖర్ అన్నారు. మంగళవారం దెందులూరు మండలం ఐసిడిఎస్ పెదపాడు ప్రాజెక్టు పరిధిలో గల కొవ్వలి గ్రామం నందు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు ఏ సి డి పి ఓ ఎం సునీల్ రాజశేఖర్ హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మే 21వ తారీకు నుంచి జూన్ 21వ తారీకు వరకు ఈ యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .ప్రతిరోజు యోగా చేయాలి అని యోగా చేయడం వల్ల మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వలి సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవి,సిబ్బంది వి అన్నపూర్ణ బి ప్రమీల అంగన్వాడీ కార్యకర్త డి నాగవేణి సహాయకులు ఎన్ జ్యోతి కిషోరి బాలికలు తల్లులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**కుకునూరు విలేకరి (నవభూమి) మే 27 :-** ఈరోజు తాసిల్దార్ కుక్కునూరు రమేష్ మండల సర్వేయర్ కుక్కునూరు పోలీస్ ఇన్స్పెక్టర్ రమేష్ వారి సిబ్బంది తెలంగాణకు మరియు ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన కిన్నెరసాని వాగు నందు అక్రమంగా తరలిస్తున్న ఇసుక ర్యాంపుల్ని పరిశీలించినారు. ఆ ప్రదేశాన్ని ఆంధ్ర ప్రాంతముగా గుర్తించి, అటుగా తిరుగుతున్న వాహనాల బాటలను గుర్తించినారు.ఇసుక రవాణా చేస్తున్నట్టుగా తెలుసుకొని,దానిపై చట్టపరమైన చర్యలు తీసుకునుటకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది.వారి సిబ్బందిని పికెట్ గా ని నియమించినారు. ఇక నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వాహనదారులను పట్టుకుని వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడం జరిగినది.



నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
బుధవారం
28,మే, 2025

# భూగర్భ డ్రెయినేజీకి రూ.80 కోట్లు



**తాడేపల్లిగూడెం-నవభూమి :** పట్టణంలో భూగర్భ డ్రెయినేజీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ 2.0లో నిధులు కేటాయించారు. సమగ్ర ప్రాజక్టు నివేదికను సిద్ధం చేయను న్నారు. రెండో పట్టణ పరిధిలో పైప్‌లైన్లు పూర్తి చేయడంతో పాటు ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఈసారైనా ప్రాజెక్టు పూర్తి కావాలని పట్టణ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.నాడు కమీషన్ల కక్కుర్తితాడేపల్లిగూడెం పట్టణంలో భూగర్భ డ్రెయినేజీ ఏర్పాటుకోసం 2008లో బీజం పడింది. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టు మంజూరు చేయాల్సి ఉంది. రాష్ట్రం నుంచి ప్రతిపాదనలు వెళ్లినా కేంద్ర ఆర్థిక శాఖ ఆమోదం తెలపలేదు. కేంద్ర అనుమతి లేకుండానే పట్టణంలో పనులు ప్రారంభించడంతో రాష్ట్ర ప్రభుత్వమే నిధులు కేటాయించాల్సిన పరిస్థితి. అప్పటి నాయకులు కమీషన్ల కోసమే ప్రాజెక్టును ప్రారంభించారన్న విమ ర్శలు వెల్లువెత్తాయి. డ్రెయినేజీ పనుల పేరుతో రహదారులను తవ్వి పైప్ లైన్లు వేశారు. కాని సీపేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్‌టీపీ) ఏర్పాటు చేయలేకపోవడంతో భూగర్భ డ్రెయినేజీ మరుగున పడిపోయింది. కేంద్రం నుండి నిధులు కూడా మంజూరు కాలేదు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వా లు కొత్త నిధులు మంజూరు చేశాయి. తొలిదశ అమృత ప్రాజెక్టులో భూగర్భ డ్రెయినేజీ నిర్మించాలని భావించినా ఆచరణ సాధ్యం కాలేదు. గత వైసీపీ హయాంలో ఒకటో పట్టణ పరిధిలో 2 ఎస్‌టీపీల నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు తప్ప పూర్తిస్థాయి ప్రాజెక్టుపై దృష్టి పెట్టలేదు.

# రైతుల కష్టాలు మీకు కనపడవా?

◆ ప్రజాప్రతినిధులపై వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత మండిపాటు ◆ కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంతో దిక్కుతోచని స్థితిలో ఉమ్మడి జిల్లా రైతాంగం ◆ అసలు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఉన్నారా?

**అనంతపురం బ్యూరో మే 27 నవభూమి :**ప్రజాప్రతినిధులు తమ స్వార్థం, స్వప్రయోజనాలను వీడి ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగాన్ని ఆదుకునే దిశగా చర్యలు తీసుకోవాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఖరీఫ్ సీజన్ ముంచుకొస్తున్నా అన్నదాతల గురించి పట్టించుకునే నాథులే కరువయ్యారని, ఇప్పటి వరకు కనీసం ఒక్క సమీక్ష చేసిన పాపానపోలేదని మండిపడ్డారు. ఇకనైనా నిర్లక్ష్యం వీడి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నైరుతి రుతుపవనాలు ఇప్పటికే కేరళ తీరాన్ని తాకాయని, మరో ఐదారు రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుందన్నారు. విత్తన కేటాయింపులు, సరఫరా విషయంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో సుమారు 15 లక్షల ఎకరాలకు పైబడి అన్ని పంటలు సాగవుతాయని అధికారులు అంచనా వేసినట్లు తెలిపారు. ఇందుకోసం 3.11 లక్షల క్వింటాళ్ల విత్తనం అవసరమని ప్రతిపాదనలు పంపితే కేవలం 1.14 లక్షల క్వింటాళ్లు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. గత ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు నష్టపోయాయని, ఈ ఏడాది ముందస్తుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికంగానే పంటలు సాగు అవుతాయన్నారు. ఓ వైపు రైతులు పంట సాగు సన్నాహకాల్లో ఉన్నా ఇప్పటి వరకు వేరుశనగ, కంది, ఆముదం, మొక్కజొన్న, పత్తి తదితర విత్తనాలు సరఫరా కాలేదన్నారు. గత రబీలో నాణ్యమైన విత్తనాలు వచ్చినా వాటిని కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోలేదన్నారు. రబీలో సాగు చేసిన వేరుశనగ అంతా ఇతర జిల్లాలకు తరలిపోయిందన్నారు. సాగుకు తగ్గట్టుగా విత్తనాలు అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం విఫలమవుతోందని తెలిపారు. 40 శాతం సబ్సిడీతో వేరుశనత విత్తనం సరఫరా చేస్తామని చెబుతున్నారని, ఈనెలాఖరులోగా అన్ని రకాల విత్తనాల పంపిణీని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయే అవకాశం ఉందన్నారు.ఇస్తామన్న పెట్టుబడి సాయం ఏదీ?వైఎస్ జగన్ హయాంలో రైతులకు పెట్టుబడి సాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏటా రూ.13,500 అందజేశాయని అనంత వెంకటరామిరెడ్డి గుర్తు చేశారు. గత ఎన్నికల



సమయంలో అన్నదాత సుఖీభవ కింద ఏటా రూ.20 వేలు అందిస్తామని చెప్పిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక కేంద్రం వాటాతో కలిపి రూ.20 వేలు ఇస్తామని అంటున్నారన్నారు. పోనీ అదైనా ఇచ్చారా అంటే ఒక ఖరీఫ్, రబీ సీజన్ ముగిసి మరో ఖరీఫ్ సమీపిస్తున్నా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. జగన్ హయాంలో రైతులకు సున్నావడ్డీ, పావలా వడ్డీ అందేవని, కానీ నేడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదన్నారు. బ్యాంకర్లు రుణాలను రెన్యూవల్ చేయడం లేదని, రైతుల పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా ఒక్క ప్రజాప్రతినిధి కూడా మాట్లాడడం లేదన్నారు.ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలి 2023%-%2024 ఖరీఫ్‌లో 17 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఎన్నికల తర్వాత కేంద్ర బృందం కూడా పర్యటించిందన్నారు. కానీ ఇప్పటి వరకు ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదన్నారు. అదేవిధంగా 2024 ఖరీఫ్ సీజన్‌లో కూడా పెద్ద ఎత్తున పంటలు నష్టపోయారని, కానీ కేవలం 7 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించారన్నారు. సెంట్రల్ టీం వచ్చి వెళ్లినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని ఆదుకున్న దాఖలా లేదని తెలిపారు. వైఎస్ జగన్ హయాంలో ఉచిత పంటల బీమా అమల్లో ఉండేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ పథకాన్ని తీసేశారని అన్నారు. గత ఖరీఫ్, రబీ సీజన్‌లలో పంట నష్టపోయిన రైతాంగానికి కూడా ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ అందించలేదన్నారు. ప్రజాప్రతినిధులు మాటలకే పరిమితం అవుతున్నారని, ఇటీవల జిల్లాకు ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చి వెళ్లినా కనీసం రైతు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లలేకపోయారన్నారు.ఒక్క సమీక్ష అయినా చేశారా?ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఒక్క సమీక్ష అయినా జరిపారా? అంటూ ప్రజాప్రతినిధులపై అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. రైతుల కష్టాలను ఇప్పటికే ప్రతిపక్షాలు, రైతు సంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాయని.. పత్రికల్లో కూడా అనేక కథనాలు వస్తున్నట్లు చెప్పారు. ఇటీవల తాను వ్యవసాయశాఖ జేడీతో మాట్లాడితే వారం, 10 రోజుల్లో విత్తనాలు పంపిణీ చేస్తామని అంటున్నారని, కానీ రైతులకు అవసరమైన మేరకు విత్తనాలు అందే పరిస్థితి లేదని అధికారులే చెబుతున్నారన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని, ఇద్దరు ఎంపీలు, 14 మంది ఎమ్మెల్యేలు కూటమి పార్టీలకు చెందిన వాళ్లే ఉన్నా రైతుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఇటీవల జెడ్పీ సమావేశం ఐదారు గంటలు జరిగితే రైతు సమస్యలపై ప్రస్తావించిన పాపానపోలేదన్నారు. అనవసరమైన విషయాలు, ఆ ఫొటో ఇక్కడుండాలి.. ఈ ఫొటో అక్కడుండాలి.. అని అనుకోవడమే సరిపోయిందన్నారు.అధిక ధరలకు ఎరువుల అమ్మకాలు గత ఏడాది డీఏపీ, యూరియా, పొటాష్ కృత్రిమ కొరత సృష్టించారని అనంత తెలిపారు. బస్తాపై రూ.30 నుంచి రూ.50 వరకు అధికంగా అమ్ముకున్నారన్నారు. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి ఉందన్నారు. మార్క్‌ఫెడ్, డీసీఎంఎస్‌లలో మాత్రమే యూరియా, డీఏపీ, పొటాష్ పెట్టుకున్నారని, కానీ అది 20 శాతం కూడా సరిపోదన్నారు. ఈ నేపథ్యంలో రిటైల్ వ్యాపారస్తుల నుంచి కొనుగోలు చేయాల్సి ఉంటుందని, కానీ వాళ్ల వద్ద కూడా స్టాక్ లేదన్నారు. మరో పది, 15 రోజుల్లో పంటలు సాగు చేయాలంటే ఎరువులు అందుబాటులో లేకుంటే ఎలాగని ప్రశ్నించారు.ఆదాయం, వ్యాపారాలపైనా దృష్టి రైతులు అష్టకష్టాలు పడుతుంటే ప్రజాప్రతినిధుల దృష్టంతా ఆదాయం, వ్యాపారాలపైనే ఉందని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలను, జగన్‌ను విమర్శించడంపైనే శ్రద్ధ చూపిస్తున్నారని.. ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన రైతాంగాన్ని పట్టించుకోవడం లేదన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్నా ఒక్క సమీక్ష చేయలేదని, అసలు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఉన్నారా? అని ప్రశ్నించారు. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి లేదని చెప్పారు. కడపలో మహానాడు జరుగుతోందని.. సీఎం, వ్యవసాయశాఖ మంత్రి, అందరూ అక్కడే ఉంటారన్నారు. తక్షణం సీఎంతో మాట్లాడి ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగం కష్టాలు తీర్చే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## అదిగో.....మన చింతమనేని వస్తున్నారు





**దెందులూరు మే 27 నవభూమి :**అదిగో.....మన చింతమనేని వస్తున్నారు...., వెనుకడుగు అనేది తెలియని మన టైగర్ వస్తుంది" అంటూ కడపలో చింతమనేనినీ చుట్టూ ముట్టిన అభిమానులు కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పై ఉవ్వెత్తున ఎగసిన అభిమానం..జిల్లాలకు, ప్రాంతాలకు అతీతంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ని ఎంతో అభిమానంగా పలకరిస్తూ, స్వాగతం పలుకుతూ, సెల్ఫీలు దిగుతూ తమ ఆనందాన్ని పంచుకున్న రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన తెలుగు తమ్ముళ్లు, తెలుగు మహిళలు, అభిమానులు..కడప గడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ అతిపెద్ద పండగ - మహానాడు కార్యక్రమంలో ఫుడ్ కమిటీ సభ్యుడిగా ఉన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కార్యక్రమానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ శ్రేణులకు జరుగుతున్న భోజన సౌకర్యాలను దగ్గరుండి పర్యవేక్షించడంతోపాటు స్వయంగా వడ్డించి కార్యకర్తలతో మమేకమయ్యారు. పెద్ద సంఖ్యలో మహానాడులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఫైర్ బ్రాండ్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ క్రేజ్ తో మహానాడు లో సందడి చేశారు.

## యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్‌లో జిల్లా టాప్ 3లో ఉండాలి

### రిజిస్ట్రేషన్స్‌పై గంట గంటకు మానిటర్ చేయాలి



**అనంతపురం, మే 27 : నవభూమి** :యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ లో జిల్లా టాప్ 3 లో ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి యోగాంధ్ర క్యాంపెయిన్ పై వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యాశాఖ, డిఆర్డిఏ, డ్వామా, హౌసింగ్, హెల్త్, ఆయుష్, స్పోర్ట్స్, తదితర శాఖల క్షేత్రస్థాయి అధికారులతో పలు దఫాలుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో క్షేత్రస్థాయి అధికారులు అందరిచేత యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ చేయించాలని, రిజిస్ట్రేషన్స్ పై జిల్లా అధికారులు నిత్యం మానిటర్ చేయాలన్నారు. గంటకు 5 వేల రిజిస్ట్రేషన్స్ చేయించాలని, గంటగంటకు మానిటర్ చేసి రిజిస్ట్రేషన్స్ మరిన్ని పెంచాలన్నారు. రిజిస్ట్రేషన్స్ లో జిల్లా టాప్ 3 లో ఉండేలా చూడాలని, ప్రజలు, వారి కుటుంబ సభ్యులు, అధికారులు, ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్స్ చేసుకోవాలని, అధికారులంతా రిజిస్ట్రేషన్ పై మరింత దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని విద్యాశాఖ పరిధిలో ఉపాధ్యాయులు, పిల్లలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆయా శాఖల మండల అధికారులు రిజిస్ట్రేషన్స్ విస్తృతస్థాయిలో చేయించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటున్నారు



**మాడుగుల మే 27 నవభూమి** :మాడుగుల : నియోజక వర్గం లోని దేవరాపల్లి మండలం తారువా గ్రామంలోని వైఎస్ఆర్ ఆడిటోరియం లో నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు , అనకాపల్లి పార్లమెంట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది కావస్తున్న ఎక్కడ అభివృద్ధి అనేది కనిపించడం లేదని వారు అన్నారు. రాష్ట్ర ప్రజలు మళ్ళీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటున్నారు అని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటి చొరవతో చిన్నారికి వైద్య సహాయం

**మణికేశ్వరం, మే 27 (నవభూమి)** అద్దంకి మండలంలోని మణికేశ్వరం గ్రామానికి చెందిన చిన్నారి గండి ఇషాంత్‌కు అత్యవసర శస్త్రచికిత్స అవసరమైన నేపథ్యంలో, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేకంగా చొరవ చూపారు. చిన్నారి వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 80,000 (ఎనభై వేల రూపాయలు) మంజూరు అయ్యాయి.మంత్రి ఆదేశాల మేరకు, ఈ నిధులను చెక్కు రూపంలో ఇషాంత్ తండ్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, గ్రామ తెదేపా నాయకులు పాల్గొన్నారు.



# యోగపై అవగాహన ర్యాలీ

◆ యోగను ప్రతి ఒక్కరు అలవరచుకోవాలి:డియంహెచ్ ఓ.డా.ఈ. బి దేవి




**అనంతపురం మే 27 నవభూమి :**అంతర్జాతీయ యోగ దినోస్తావం (జూన్ 21 ,2025 .)కార్యక్రమం లో భాగంగా "యోగాంధ్ర " మాసోస్తవం (21/5/2025 నుండి 21/6/2025)కార్యక్రమం 7 రోజు యోగా పై ప్రజల అవగాహన కోసం ర్యాలీ నిర్వహించడం జరిగింది .ఈ ర్యాలీ కారక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,యోగ నోడల్ అధికారి డా .ఈ .బి .దేవి ప్రారంభించారు ,ఈ ర్యాలీ అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ నుండి సప్తగిరి సర్కిల్ శ్రీకంఠం సర్కిల్ మీదుగా తిరిగి ఆర్ట్స్ కళాశాల కు చేరుకోవడం జరిగింది , ర్యాలీ లో పాల్గొన్న ర్యాలీ అమాంతం అనేక స్లోగన్స్ ఇవ్వడం జరిగింది.ముఖ్యంగా సంపూర్ణ ఆరోగ్యం యోగతో సాధ్యమని ,యోగచేయండి ఆరోగ్యంగా ఉండండి - ?మన ఆరోగ్యం మన చేతులలో- ?ఆసనం ఆరోగ్యానికి శ్వాసనం అంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ కొనసాగించారు .ఈసందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి , యోగాంధ్ర కార్యక్రమం జిల్లా నోడల్ అధికారి డా ఈ బి దేవి యోగ యొక్క ప్రాముఖ్యత గూర్చి యోగ లో పాల్గొన్న వారికి తెలియపరిచారు .అలాగే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వల ఆదేశాలు మేరకు "యోగ ఫర్ వన్ ఎర్త్ , వన్ హెల్త్ "అన్న నినాదం యోగాఫర్ సెల్ఫ్ అండ్ యోగ ఫర్ సోసైటీ"అన్న లక్ష్యం తో ఈ నెల మే 21 తేదీ నుండి జూన్ 21 అంతర్జాతీయ యోగ దినోస్తావం వరకు జిల్లా యందు ప్రతి రోజు జిల్లా వ్యాప్తంగా యోగ తరగతులు వివిధ ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతుందని అలాగే యోగ ద్వారా అనేక రకాల జబ్బులను ముందుగానే నివారించుకోవడం జరుగుతుందని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా యోగ చేసుకోవాలని దీని వలన మానసిక మరియు శారీరక ఆరోగ్యం పొందడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆయుష్ జిల్లా అధికారి డా రాంకుమార్ , డా లల్యా నాయిక్,, ఎన్ సి డి డా నారాయణస్వామి ,యోగ మాస్టర్లు గురురాజరావు , కృష్ణవేణి ,చలపతి , డి పి ఆర్ ఓ గురుస్వామి శెట్టి ,డెమో త్యాగరాజ్ , ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ , కిరణ్ ,జిల్లా స్పోర్ట్స్ అధికారి అనిల్ ,ఐ యం ఎ, డా మురళి కృష్ణ , డా శ్రీనాథ్ , ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ ,ఐసిడిఎస్ శ్రీదేవి , వివేకానంద యోగకేంద్రం దివాకర్ ,ఆంజనేయులు ,రాజశేఖర్ ,బ్రహ్మకుమారీలు, ఆర్టాఫ్ లివింగ్, వివిధ నర్సింగ్ కాలేజీలవిద్యార్థులు ,మొదలగువారు పాల్గొన్నారు.

# అమగంపల్లి చెరువులో నకిలీ పట్టాలు

◆ చెరువుకు పెన్సింగ్ పట్టించుకోని రెవెన్యూ అధికారులు





**కాశినాయన మే 27 ( నవభూమి ) :**ఖాళీ జాగా కనిపిస్తే చాలు జబ్జా రాయుళ్లు వాలిపోతున్నారు. ప్రభు త్వ బంజరు భూములు కాకుండా చెరువులు కూడా కబ్జా చేస్తున్నారు. దీంతోచెరువులకు రక్షణ లేకుండా పోయింది. అదును చూచి చాపక్రింద నీరులా కబ్జారాయుళ్లు వాలిపోతు న్నారు..కాశినాయన మండలంలోని అమ గంపల్లి చెరువు దాదాపు 200 ఎక రాల విస్తీర్ణంలో ఉంది. ఆయకట్టు అక్కంపేట, కొట్టాలపల్లి, అమగం పల్లి, ముదుమాల గ్రామాల్లో ని దాదాపు 700 ఎకరాల ఆయకట్టు ఉంది. ఈచెరువుకు బ్రహ్మసాగర్ ఎడమ కాలువ ద్వారా సాగునీరు రావడంతో ఏటా రెండు పంటలు రైతులు సాగుచేసుకుంటున్నారు.రైతుల ముఖంలో చిరునవ్వులు పూయిస్తున్న ఈచెరువుపై కబ్జారా యుళ్లు కన్నుపడింది. వేసవికాలం కావడంతో ఎండిపోయింది. దీంతో రోడ్డు ప్రక్కన ఖాళీగా కనబడెసరికి అక్రమార్కులకన్నుపడింది. దీంతో రెవెన్యూ అధికారులను సెట్రైట్ చేయడంతో నాభుమికి సంబంధిం చి నకిలీ పట్టాలు సృష్టించి నాది భూమి అంటూ చెరువు తూములు సైతం బిగించి చుట్టూ పెన్సింగ్ వేసి బహిరంగంగా ఆక్రమిస్తున్నారు. ఈవిషయం తెలుసుకొని గ్రామస్తు లు అడ్డం తీరగడంతో అసలు విష యం బయటకు వచ్చింది.చెరువు కట్టినప్పుడు తీసుకున్న భూముల కు నష్టపరిహారం ఇచ్చినప్పటికీ రెవెన్యూ రికార్డుల లో చేరువుగా చూపకుండా పోవడంతో దానిని ఆసరాగా తీసుకుని నకిలీ పట్టాలు పుట్టుకొచ్చాయి. ఒకవేళ ఆక్రమించిన వారు ఇక్కడివారుకాదు పోరుమా మిళ్ళ, మైదుకూరు, హైదరాబాద్, దువ్వూరు, బుక్కాయపల్లి తదితర ప్రాంతంల్లోని వారు. వీరి ఏఅసైన్మెం ట్ స్థానికులు గాఆమోదించిపట్టాలు ఇచ్చిందో తెలియడంలేదు. పోరుమా మిళ్ళకు చెందిన షేక్ మునీర్ తండ్రి మహబూబ్ బాషా పేరున ఏకంగా 5-00ఎకరాలు డికెటి పట్టానుపుట్టిం చారు. వెంటనేచెరువుచుట్టూ,కొత్తగా నిర్మించిన రోడ్డు కు చుట్టూ నాదే అంటూ ఏకంగా పెన్సింగ్ వేశారు. డికెటి పట్టా ఒక్కొక్కరికి 2-00 ఎకరా లకుమించి ప్రభుత్వంఇవ్వదు. ఇక్కడ మునీర్ కు 5-00ఎకరాలు భూమి ఒక వ్యక్తి పేరున పట్టా ఎలా ఇస్తారు. స్థానికుడు కూడాకాదు. చెరువుచుట్టూ పెన్సింగ్ వేస్తేపశువులు, మేక లు, గొర్రెలు, కొండపనులుకరువు పనులకు ఇక్కడ నుండే వెళ్ళాలి. మరి ఇవ్వి ఎక్కడికి వెళ్ళాలి ఎక్కడ మేయాలని స్థానికులు మండిపడ్డారు అదేవిధంగా చెరువు మధ్యలో రెడ్డి మాన్యం పేరుతో కొంత భూమి కొని చెరువులో సుమారు ఎకరాల భూమిని ఆక్రమించి చేపలతొట్టిగా కడుతున్నారు. ఇదంతా బహిరం గంగా జరుగుతున్న రెవెన్యూ అధి కారులు నోరుమెదపకుండా ఉన్నా రు. చర్యలు ఎందుకు తీసుకోలేదని అడిగితే వారికి ఆన్ లైన్ లో ఉంది అంటారు. చెరువులో పట్టాలు ఎలా ఇస్తారని అడిగితే మాకెమి తెలియ దు సర్వేయర్ సర్వే చేసి హద్దులు వేశారు అంటారు. ఇది చెరువు కాద ని రాసివ్వమంటే ఇవ్వరు. సర్వేయ ర్ కు ఇది చేరువని తెలిసి కూడా ఎలా సర్వే చేశారు అంటే కరెన్సీ మహిమ అనే సమాధానంవస్తుంది. వీరి లంచావతారం కారణంగా చెరు వు ను కోల్పోయి రైతుల పొలాల్లో నీళ్లు లేక బీళ్లు వాలిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు.ఇప్పటికైనా బద్వేలు ఆర్డీఓ స్పం దించి చెరువును డ్రోన్ సర్వే చేసి చెరువును కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు.లేకుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్,మంత్రిలోకేష్ దృష్టి కి తీసుకెళ్లి లోకాయుక్త కోర్టు లో కేసువేస్తామని స్థానికులు తెలిపారు. మరి అధికారులు ఏమి చేస్తారో వేచి చూడాల్సిందే.

# నూతనంగా టిడిపి మండల అధ్యక్షుడు ఘన సన్మానం

◆ ముస్లిం మైనార్టీ నాయకుడు సయ్యద్ గౌస్ బాషా



**మర్రిపాడు (నవభూమి)** నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ దేవరాల గంగాధర్ యాదవ్ ను మాజీ మండల అధ్యక్షుడు శాఖమూరి నారాయణ నివాసంలో మండల పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు సయ్యద్ గౌష్ బాషా, టీడీపీ యువనాయకులు రవీంద్ర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూటీడీపీ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీబలోపేతానికి కృషి చేశారన్నారు. అధిష్టానం ఆయన చేసిన సేవలను గుర్తించి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆశీస్సులతో కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టారు. మండల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## యోగపై సచివాలయం సిబ్బందికి శిక్షణ



**మాడుగుల మే 27 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం ఎంపిడిఓ కె.అప్పారావు ఆధ్వర్యం లో యోగ పై సచివాలయం సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ కె.అప్పారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు సచివాలయం సిబ్బంది కి యోగ పై శిక్షణ ఇస్తున్నట్లు ఆయన అన్నారు.మండలం లోని 200 మంది సచివాలయం సిబ్బంది కి 4 మాస్టర్ ట్రైయినీలను నియమించినట్లు ఆయన చెప్పారు.వారు సిబ్బందికి అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

## ఇసుక మాఫియా తవ్వకాల వల్లే 8 మంది యువకులు గల్లంతయ్యారు

### సిపిఎం ఆరోపణ



**అమలాపురం . మే 25.(నవభూమి ప్రతినిధి.) :**ముమ్మిడివరం సమీ పంలోని కమినిలంక గోదావరిలో ఇసుక మాఫియా తవ్వకాల వల్లే యువకులు గల్లంతయ్యారని సిపిఎం నాయకులు ఆరోపించారు.గల్లంతయిన యువకుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆ పార్టీ నాయకులు డిమాండ్ చేసారు. సోమవారం జరిగిన నదీ ప్రమాదంలో ఎనిమిది మంది విద్యార్థులు యువకులు మరణించారని దీనికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని సిపిఎం పార్టీ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది .మంగళవారం ఘటనా స్థలాన్ని సిపిఎం పార్టీ బృందం సందర్శించింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెంవెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇది ముమ్మాటికి ఇసుక మాఫియా చేసిన అక్రమ ఇసుక తవ్వకాలు వల్లే జరిగిన ప్రమాదంగా భావిస్తున్నామని ఈ ప్రమాదానికి పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కడపలో అతి పవిత్రమైన అమీన్ పీర్ దర్గాని దర్శించుకున్న బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

**బాపట్ల - నవభూమి :** కడపలో అతి పవిత్రమైన అమిన్ పీర్ దర్గాని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మంగళవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ అమిన్ పీర్ దర్గాని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఆ అల్లా దయతో ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలన్నారు.



## 'బాధితులకు న్యాయం చేస్తాం'

**కర్నూలు-నవభూమి :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేసామని డీఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు. సోమవారం నగరంలోని కొత్తపేటలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు డీఎస్పీ బాబు ప్రసాద్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వచ్చే పిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 101 ఫిర్యాదులు వచ్చాయి. డీసీఆర్‌బీ సీఐ గుణశేఖర్, స్పెషల్ బ్రాంచ్ సీఐలు కేశవరెడ్డి, తేజమూర్తి ఉన్నారు. ఫిర్యాదుల్లో కొన్ని.. హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి హైదరాబాదుకు చెందిన శిరీష, భాను రాథోడ్ రూ.3 లక్షలు తీసుకుని నకిలీ ఆఫర్ లెటర్ ఇచ్చి మోసం చేశారని కర్నూలు గణేష్ నగర్‌కు చెందిన జమున ఫిర్యాదు చేశారు. ఇరిగేషన్ డిపార్టుమెంటులో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం గానీ, రికార్డు అసిస్టెంట్ ఉద్యోగం గానీ ఇస్తామని చెప్పి కర్నూలు వెంకటరమణ కాలనీకి చెందిన సురేష్ రూ.6 లక్షలు తీసుకుని మోసం చేశారని కర్నూలు బాలాజీనగర్‌కు చెందిన నివేదిత ఫిర్యాదు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు తన వివరాలు సేకరించి తమ పేరు మీద అసభ్య పదాజాలతో వివిధ అడ్రస్సుల పేర్లతో ఉత్తరాలను రిజిస్టర్ పోస్టు కూడా చేస్తున్నారని కర్నూలు మద్దూరునగర్‌కు చెందిన నగేష్ పిర్యాదు చేశారు.



## మడకశిర ఎమ్మెల్యే వాల్మీకి బోయలపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి



**అనంతపురం మే 27 నవభూమి :**ఇటీవల మడకశిర ఎమ్మెల్యే వాల్మీకి బోయల ఆత్మగౌరవాన్ని,ఆత్మాభిమానాన్ని దెబ్బ తీసే విధంగా మాట్లాడడంతో ఆ మాటలు వెనక్కి తీసుకోవాలని రుద్రంపేటలో వాల్మీకి భవన్లో ఉమ్మడి అనంతపురం జిల్లా వాల్మీకి నాయకులు తమ యొక్క వ్యతిరేకతను తెలియజేశారు. ఈ సందర్భంగా బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్ర హరి మాట్లాడుతూ శాసనసభ్యులు అయ్యుండి కూడా కుల ప్రస్తావన ఎలా తీసుకొస్తారని మీరు మడకశిరలో గెలిచింది రిజర్వేషన్ ద్వారా అనే విషయం గుర్తుంచుకోవాలని వాల్మీకి నాయకులందరూ ఎక్కువ జనాభా ఉన్నారని అందువల్లనే వాల్మీకుల ఓట్ల శాతం ప్రకారం ఎమ్మెల్యేలు ఎంపీలు అయ్యారని మాజీ ఎంపీ తలారి రంగయ్య గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడానికి ఈ వ్యాఖ్యలు రంగయ్య ని కాదు రాష్ట్ర వాల్మీకులు అందరికీ వర్తించేలా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఉమ్మడి ఐక్య వాల్మీకులందరూ వ్యతిరేకత వ్యక్తం చేస్తూ రాజకీయాల గురించి మాట్లాడుకోండి తప్పులేదు కానీ వాల్మీకి కుల ప్రస్తావన తీసుకురావడం వాల్మీకుల మనోభావాలను దెబ్బతీయడమేనని వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు తెరతీయాల్సి వస్తుందని ఆంధ్రప్రదేశ్ వాల్మీకులు తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోయ సాంబశివ, రేనాటి శ్రీనివాసులు, కుంటిమద్ది రమేష్ పేరూరు మోహన,తిప్పయ్య,గుత్తి చంద్ర మోపురి ఈశ్వర్,గంగవరం శశి,విజయ్, నారాయణస్వామి,రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేలో నమోదైన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

### సిసిఎల్‌ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి. జయలక్ష్మి



**బాపట్ల-నవభూమి :** రెవిన్యూ సదస్సులు రీ సర్వేలో నమోదైన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని సి సి ఎల్ ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి జయలక్ష్మి తెలిపారు. రెవెన్యూ అంశాలపై మంగళవారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశం ద్వారా జిల్లా నుంచి కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జయలక్ష్మి చెప్పారు. పర్యావరణ విపత్తు సమయంలో ఏదైనా సంఘటనలు జరిగితే తక్షణమే ఏపీ రాష్ట్ర పర్యావరణ విపత్తు నిర్మూలన, నిర్వహణ సంస్థకు సమాచారం ఇవ్వాలన్నారు. ఘటనకు సంబంధించిన వివరాలు వాట్సాప్ ద్వారా పంపాలని కలెక్టర్లకు సూచించారు. సముద్రంలో అల్పపీడన ద్రోణి వంటివి ఏర్పడగానే అకాల వర్షం, ఉరుములు, మెరుపులు పిడుగుపాటుతో ప్రమాదాలు జరగవచ్చన్నారు. వీటిని పరిగణనలోకి తీసుకొని కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. నష్టాల నివారణపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్లు లవన్న, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బార్క్ శాస్త్రవేత్తగా పుల్లాయిపాలెం గ్రామ యువకుడు



**బాపట్ల-నవభూమి :** చీరాల మండలం పుల్లాయిపాలెం గ్రామానికి చెందిన యువకుడు నక్కల సాంబశివరావు (23) చిన్న వయసులోనే భారత ప్రభుత్వ బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) శాస్త్రవేత్తగా ఎంపికయ్యారు. తండ్రి నాగరాజు ఒక సామాన్య రైతు. చిన్ననాటి నుంచి సాంబశివరావు కష్టపడి చదువుకున్నారు. పది వరకు బాపట్లలో ఇంటర్, నాగార్జునసాగర్ లోని ఏపీఆర్జేసీ, విజయవాడ విఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశారు. బిటెక్ పూర్తయిన వెంటనే గేట్ సి బి టి పరీక్షలు రాసి దేశవ్యాప్తంగా 289 ర్యాంకు సాధించారు. అనంతరం పార్క్ నిర్వహించిన ముఖాముఖిలో గ్రూప్స్ ఏ క్యాడర్ శాస్త్రవేత్తగా ఎంపికయ్యారు శారీరక సామర్థ్య వైద్య పరీక్షల అనంతరం ప్రస్తుతం పది నెలలుగా శిక్షణలో ఉన్నారు పోటీ పరీక్షల కోసం ఎక్కడ శిక్షణ తీసుకోలేదన్నారు సొంతగానే చదివానని చరవాణి ద్వారా చెప్పారు. పుల్లాయిపాలెంలో ఒక యువకుడు దేశ రక్షణ వ్యవస్థలో కీలకమైన సంస్థలు శాస్త్రవేత్తగా ఎంపిక కావడంపై పుల్లాయిపాలెం గ్రామ పెద్దలు, ఉద్యోగ సంఘం ప్రతినిధులు, బంధుమిత్రులు అభినందిస్తున్నారు.

## ఎగసిపడుతున్న సముద్రం..

**మలికిపురం-నవభూమి :** వాతావరణ పరిస్థితుల ప్రభావంతో రాజోలు దీవిలో సముద్రంలో ఆదివారం రాత్రి అలలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. ఉవ్వెత్తున కెరటాలతో సముద్రం ముందుకు వచ్చినట్టు స్థానికులు తెలిపారు. వాతావరణ పరిస్థితులతోపాటు తీరంలో వచ్చిన మార్పులు దీనికి కారణమని చెబుతున్నారు. అలల తీవ్రతకు భూమి భారీగా కోతకు గురవుతోంది. సముద్రంలో అలలు ఉధృతికి శంకరగుప్తం డ్రెయిన్ సైతం పొంగి ప్రవహిస్తోంది. ఫలితంగా నివాస ప్రాంతాలతో పాటు కొబ్బరి తోటల్లోకి, రోడ్లపైకి కూడా ఉప్పునీరు ముంచెత్తుతూ వస్తోంది.



### గృహ నిర్మాణాలు ప్రభుత్వం నిర్దేశించిన

# లక్ష్యాలను అధికారులు చేరుకోవాలి



జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



**బాపట్ల-నవభూమి :**పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. పక్కా గృహ నిర్మాణాల లక్ష్యాలపై జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో మంగళవారం ఆయన కలెక్టరేట్ నుంచి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాల నిర్మాణాలలో పురోగతి లేకపోతే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. గృహ నిర్మాణాలలో పురోగతి కనిపించాలని, ప్రస్తుతం లెంటిల్ దశలో ఉన్నవి స్లాబ్ దశకు, స్లాబ్ వేసినవి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 10వ తేదీన మెగా గృహప్రవేశాల కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లాలోనూ నిర్మాణాలు పూర్తిచేసిన వాటిని ప్రారంభించాలన్నారు. ఇందుకొరకు 8,299 గృహాలు పూర్తిచేయాలనే ఉద్దేశంతో లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. ఇప్పటివరకు 3,240 గృహాలు పూర్తిచేసిన విషయాలను అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మిగిలిన వాటిని ఎందుకు పూర్తి చేయలేదని మండల స్థాయిలో అధికారులను నిలదీశారు. 57 మంది సచివాలయాల సిబ్బంది పనితీరులో పురోగతి లేదని, విధినిర్వహణలో నిర్లప్తంగా వ్యవహరిస్తున్నారనే కారణంతో 57 మంది సచివాలయాల సిబ్బందిని తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీలకు అదనంగా రూ.50,000 రుణం, ఎస్టీలకు రూ.75,000 రుణాలను అదనంగా ఇస్తున్నప్పటికీ ఎందుకు పూర్తి కాలేదని ప్రశ్నించారు. 2,651 మంది ఎస్సీ, ఎస్టీలకు అదనంగా రుణం ఇస్తున్నామన్నారు. వారికి ఆర్థిక ప్రోత్సాహం అందించినప్పటికి గడిచిన నెల రోజులలో వారి విధుల పట్ల నిర్లిప్తం, పురోగతి శూన్యంగా ఉండడంతో 92 మంది సచివాలయాల సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. 2,303 గృహాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని ఆదేశించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాలలోనూ పురోగతి కనిపించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లోపంతోనే నిర్మాణాలలో జాప్యం జరుగుతోందన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మరింత పెరగాలని అధికారులకు సూచనలు చేశారు. పి.ఎం.ఏ.వై పథకం-2.0 లో లబ్ధిదారులకు పొజిషన్ ధ్రువీకరణ, ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రాలు తక్షణమే జారీ చేయాలని ఆర్డీవోలు, తహసిల్దార్లను ఆయన ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద 90 రోజుల పని దినాలను లబ్ధిదారులకు వర్తింప చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్, వెంకటేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారులు, ఈఇలు,డిఈ లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


### యోగా చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు

# మానసిక ఉల్లాసం లభిస్తుంది




జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**బాపట్ల -నవభూమి :** మనిషి దయనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని, యోగా చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మంగళవారం ఉదయం యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా భావనారాయణ స్వామి గుడి ఎదురుగల రథం బజారులో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, ఈరోజు ఈ కార్యక్రమం ఈ రథం బజార్లో జరుపుకోవటం వలన ప్రజలలో ఒక ఆసక్తి పెరుగుతుందన్నారు. ఈ విషయం జిల్లా వ్యాప్తంగా మీడియా ద్వారా వ్యాపిస్తుందని అన్నారు. యోగ మన దైనందిని జీవితంలో భాగం చేసుకొని దీనిని ఒక అలవాటుగా చేసుకోవాలన్నారు. యోగ వలన ఆరోగ్యం మెరుగు పడుతుందని తెలిపారు. చాలా సంవత్సరాల క్రితం పతంజలి గురువు ఈ యోగ ప్రక్రియని ప్రజల్లోకి తీసుకొచ్చారని తెలిపారు. మన దేశానికే పరిమితమైన ఈ యోగా కార్యక్రమాన్ని ప్రపంచానికి 2014లో భారత ప్రధాని పరిచయం చేశారని తెలిపారు. 2015 వ సంవత్సరంలో లక్ష 53 వేల మందితో గుజరాత్ లో అతిపెద్ద మాస్ యోగ నిర్వహించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి విచ్చేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీ తో ఈసారి అంతర్జాతీయ యోగా దినోత్సవం మన రాష్ట్రంలో జరుపుకుంటామని, ఆ కార్యక్రమానికి వారిని హాజరు కావాలని కోరినట్లు తెలిపారు. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖపట్నం లో నిర్వహించే కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 5 లక్షల మందితో ఒక మాస్ యోగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నెల రోజులపాటు యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. మే 21న పోలీస్ కవాతు మైదానంలో ఒక మినీ యోగా కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల,పార్లమెంట్ సభ్యులు,శాసనసభ్యులు సమక్షంలో నిర్వహించుకోవడమైనదని ఆయన తెలిపారు. యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. యోగా కార్యక్రమాన్ని రాబోయే రోజుల్లో భట్టిప్రోలు, సూర్యలంక బీచ్, రామాపురం బీచ్, బాపట్ల సూర్యలంక నగరంలో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. జూన్ 21న సూర్యలంక, రామాపురం బీచ్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై యోగా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రజలందరూ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన తెలిపారు. మాస్టర్ ట్రైనర్లుగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి ఈరోజు కలెక్టరేట్లో ఉదయం 10.30 నిమిషాలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా అధికారులు, విద్యార్థినీ,విద్యార్థులు, బాపట్ల నగర ప్రజలచే యోగా ట్రైనర్లు యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఇన్చార్జి లవన్న, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, బాపట్ల తహసీల్దార్ సలీమా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జీజీహెచ్‌లో అరుదైన ఆపరేషన్లు



**కర్నూలు-నవభూమి :** పోర్టల్ హైపర్ టెన్షన్‌తో బాధపడుతున్న అనంతపురం, నంద్యాల జిల్లాలకు చెందిన ఇద్దరు మహిళా రోగులకు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సర్జరీ వైద్యులు శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. ఈ మేరకు సోమవారం శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించిన సీనియర్ సర్జరీ ప్రొఫెసర్ డా.పి.రామకృష్ణ నాయక్ అసోసియేట్ ప్రొఫెసర్ సబీరా, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.మన్సూర్‌బాషా, డా.ప్రణీత్, అనస్థీషియా ప్రొఫెసర్ డా.సుధీర్, అసోసియేట్ ప్రొఫెసర్ డా.మురళి ప్రభాకర్ వైద్య బృందాన్ని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు సర్జరీ హెచ్‌వోడీ డా.హరిచరణ్ అభినందించారు. సర్జరీ ప్రొఫెసర్ డా.రామకృష్ణ నాయక్ అరుదైన శస్త్ర చికిత్స వివరాలను విలేకరులకు వివరించారు. అనంతపురం జిల్లా బాల వెంకటాపురానికి చెందిన 29ఏళ్ల పర్వీన్ గర్భాశయ రక్తస్రావంతో బాధపడుతూ ఏప్రిల్ 27వ తేదీ ఆసుపత్రిలో చేరిందని తెలిపారు. పోర్టల్ హైపర్‌టెన్షన్‌తో బాధపడు తున్న ఆమెకు ఎండోస్కోపిలో అన్నవాహికలో వేరిసెస్ గుర్తించి బ్యాండ్‌లిగేషన్ అనంతరం పెద్దపరిమాణంలో కొల్లాటెరల్స్, పోర్టల్ క్యావెర్నోమా గుర్తించినట్లు తెలిపారు. స్ప్లీనెక్టమీ ఈ నెల 3వ తేది నిర్వహించగా, స్ప్లీన్ బరువు 1.5 కిలోలుగా నమోదైందని చెప్పారు. ప్రాథమికంగా 50వేలు ఉన్న రక్తకణాలు అనంతరం 4లక్షలకు పెరగిం దని, ప్రస్తుతం రోగి ఆరోగ్యంగా ఉందని తెలిపారు. అలాగే నంద్యాల జిల్లా పాములపాడుకు చెందిన 15 ఏళ్ల ఎలిషారాణి వాంతుల్లో రక్తస్రావం వంటి లక్షణాలతో ఈ నెల 5వ తేదీన అడ్మిషన్ పొందగా, 8వ తేదీన ఆపరేషన్ నిర్వహించినట్లు డా.రామకృష్ణ నాయక్ తెలిపారు. రోగి వచ్చిన సమయానికి హిమోగ్లోబిన్ 6 గ్రాములు, ప్లేట్‌లెట్ కణాలు 60వేలుగా ఉండటంతో ఎండోస్కోపి బ్యాండ్‌లిగేషన్ చేశామని చెప్పారు. అనంతరం ఆపరేషన్ పరిశీలనలో స్ప్లీనోరినల్ స్టంట్ ఆపరేషన్‌ను ఈ నెల 6వ తేదీ నిర్వహించగా, రోగి రక్తకణాలు 5 లక్షలకు పెరిగాయని తెలిపారు. ఆపరేషన్ అనంతరం లక్షణాలు బాగా తగ్గిపోయి రోగి ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. కార్యక్రమంలో అనస్థీషియా అసోసియేట్ ప్రొఫెసర్ డా.మురళి ప్రభాకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.రఘు ప్రవీణ్, డా.సంధ్యా, జనరల్ సర్జరీ, పీజీ వైద్య విద్యార్థులు డా.సర్పరాజ్, డా.సాయిచరణ్, డా.శిరీష పాల్గొన్నారు.

## 'పీఆర్' ఉద్యోగుల్లో టెన్షన్

**నంద్యాల-నవభూమి :**రాయలసీమ పరిధిలోని పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో బదిలీ టెన్షన్ తారస్థాయికి చేరుకుంది. తాజా ప్రభుత్వ బదిలీ ఉత్తర్వులు ప్రకారం.. రాయలసీమ జోన్-4 పరిధిలోని ఉమ్మడి కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాల్లో పంచాయతీ రాజ్‌శాఖలో వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీకి సంబందించిన కౌన్సెలింగ్ మంగళవారం అనంతపురం జిల్లాలోని పంచాయతీ రాజ్‌శాఖ ప్రధాన కార్యాలయంలో జరుగునుంది. దీంతో ఆయా ఉద్యోగులందరూ ఉదయాన్నే సదరు కౌన్సెలింగ్‌కు హాజరుకానున్నారు. ఈ కౌన్సెలింగ్ ఆ శాఖ ఈఎన్‌సీ బాలునాయక్ అధ్వర్యంలో జరుగనుంది. ఈ క్రమంలో ఎవరిని ఎక్కడకు బదిలీ చేస్తారోనన్న ఆందోళన అందరిలో నెలకొంది. అయితే సీనియారిటీ ప్రాతిపాదికన కౌన్సెలింగ్ నిర్వహిస్తారా..? లేక ఎఫ్ఏసీ, ఓడీల రూపంలో పనిచేస్తున్న వారిని ఆయా స్థానాల నుంచి కదిలిస్తారా..? అర్హులకు తగిన న్యాయం జరుగుతుందా? అన్న సందేహాలు ఆ శాఖ వర్గాల్లో ఉంది. రాయలసీమలోని జోన్-4 పరిధిలోని ఉద్యోగులను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పరిశీలిస్తే 26 మంది డీఈఈలు ఉండగా 161 మంది ఏఈ, ఏఈఈలు ఉన్నారు. డీఈఈలు అనంతపురంలో ఏడుగురు, కడపలో 9 మంది, చిత్తూరులో ఐదుగురు, కర్నూలులో ఐదుగురు చొప్పున ఉన్నారు. అదేవి? దంగా ఏఈలు, ఏఈఈ లను పరిశీలిస్తే అనంతపురంలో 49 మంది, చిత్తూరులో 59, కడపలో 33 మంది, కర్నూలు 20మంది ఉన్నారు. నిబంధనల మేరకు ఐదేళ్లు దాటిన డీఈఈలు 11 మంది ఉండగా ఏఈలు, ఏఈఈలు 19 మంది ఉన్నారు. వీరితో పాటు టెక్నికల్ ఆఫీసర్స్, ఏటీఓలు, జేటీఓలు, సూపరింటెం డెంట్లకు బదిలీలు ఉంటాయి. సీనియర్ అసిస్టెంట్లు, ఆఫీస్ సబార్డినేట్‌ల పరంగా కొందరు కౌన్సెలింగ్‌కు హాజరవుతారు. అంతేకాకుండా రిక్వెస్ట్ బదిలీ కూడా కొన్ని ఉంటాయని సమాచారం.

## పూర్తికాని వంతెన

**హాలహర్వి-నవభూమి :**మూడు రాష్ట్రాలను కలిపేందుకు 2017లో కేంద్ర ప్రభుత్వం 167 జాతీయ రహదారిని ఏర్పాటు చేసి నిధులు విడుదల చేసింది. ఈ రహదారి కర్ణాటక రాష్ట్రం హగరి వద్ద ప్రారంభమై ఆంధ్ర సరిహద్దు చింత కుంట మీదుగా ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం, రాయచూరు నుంచి తెలంగాణ రాష్ట్రం జడ్చర్ల, మహబూబ్‌నగర్, మిర్యాలగూడ, కోదాడ వరకు మొత్తం 483 కి.మీ.లు ఉంటుంది. కర్ణాటకలో పూర్తయిన రహదారివిడతలవారీగా నిధులు మంజూరు చేస్తూ, రోడ్డు నిర్మాణ పనులు మొదలు పెట్టారు. కర్ణాటక రాష్ట్రంలో ఐదేళ్ల క్రితమే పనులు పూర్తి కాగా మన రాష్ట్రంలో మాత్రం పెండింగ్ పడింది. చింతకుంట నుంచి ఆదోని వరకు రహదారి నిర్మాణానికి రూ.180 కోట్లు మంజూరు చేశారు. తెగిన తాత్కాలిక వంతెన వంతెన నిర్మాణం పూర్తికాకపోవడంతో తాత్కాలిక వంతెన ఏర్పాటు చేశారు. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాల దెబ్బకు కత్రవాగు ఉగ్రరూపం దాల్చింది. దీంతో తాత్కాలిక వంతెన కొట్టుకుపోయి వాహనాల రాకపోకలకు ఆటంకటం ఏర్పడింది. హగరి, ఉరవకొండ, అనంతపురం, ఆదోని, ఆలూరు, బళ్లారి, కర్నూలు వెళ్లే వాహనా రాకపోకలన్నీ స్తంభించిపోయాయి. ఈ రహదారిపై వచ్చిన వాహనదారులు వంతెన పరిస్థితి చూచి మళ్లీ వెనక్కు వెళ్లిపోతున్నారు. నిలిచిన పనులుఆంధ్ర సరిహద్దు నుంచి ఆదోని వరకు ఎస్ఆర్‌కె సంస్థ కాంట్రాక్టు దక్కించుకుంది. ఆరేళ్ల క్రితమే పనులు వేగవంతం చేసింది. అయితే హాలహర్వి మండలం చింతకుంట వద్ద నిర్మాణం ఆగిపోయింది. ఆలూరు వద్ద రోడ్డు కేవలం పట్టణంలో మాత్రమే రోడ్డు నిర్మించి మిగతా చోట్ల వదిలేశారు. పత్తాలేని కాంట్రాక్టర్‌పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పత్తా లేదు, ప్రజాప్రతినిధులు కూడా పట్టించు కోవడం లేదు. పర్యవేక్షించాల్సిన అధికారులు ఇటువైపు రావడమే మానేశారు. దీంతో పనులు ముందుకు సాగడం లేదు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాచింతకుంట వాగుపై వంతెన పనులు ఐదేళ్లుగా నిలిచిపోయాయి. చిన్న వర్షం వచ్చినా తాత్కాలిక వంతెను కొట్టుకుపోతుంది. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కాంట్రాక్టర్ తీరుపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాను. కాంట్రాక్టర్‌పై చర్యలకు నివేదిక పంపాంచింతకుంట నుంచి ఆదోని వరకు జాతీయ రహదారి పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఉన్నతా ధికారులకు నివేదిక పంపాం. కనీసం వంతెన నిర్మాణాన్మి పూర్తి చేయాలని చెప్పినా కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదు. వర్షాలు ఆగిపోతే తాత్కాలిక వంతెన ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

## పాపం వారిది.. శాపం వేరొకరికి!

**రాజమహేంద్రవరం-నవభూమి :** యంత్రాంగం అలసత్వం పరోక్షంగా నలుగురు చనిపోవడానికి, ఒకరు నిందితు డిగా మారడానికి, విద్యార్థి అనా థగా మిగలడానికి కారణ మైం ది. తూర్పుగోదావరి జిల్లా రాజ మహేంద్రవరం ఆటోనగర్ జం క్షన్‌ను రోడ్డు రవాణా అధి కారు లు, పోలీసులు చెకింగ్ అడ్డాగా మార్చుకున్నారు. రేయింబవళ్లు తేడా లేకుండా వసూళ్లు చేస్తూ చలాన్లు రాస్తారు. దివాన్ చెరువు వైపు నుంచి వచ్చేటప్పుడు సరిగ్గా మ లుపు తిరిగిన తర్వాత యూనిఫాం సర్వీసు వారు కనిపిస్తారు. ఆ మలుపు నుంచి 70 మీటర్ల దూరంలోనే వీళ్లు ఉండడంతో వాహనదారులు.. ముఖ్యంగా లారీల డ్రైవర్లు కంగారుపడుతూ ఉంటారు. సోమవారం జరిగిన ప్రమాదం కూడా దాని పర్యావసానమే. బొగ్గు లోడుతో విశాఖపట్నం నుంచి మహారాష్ట్ర వెళ్తున్న లారీ డ్రైవరు రోడ్డు రవాణా సిబ్బందిని చూసి ఒక్క సారిగా కంగారుపడి (బొగ్గు లోడుకు తగిన అనుమతులు లేవని చెబుతున్నారు) సడెన్ బ్రేక్ వేశాడు. దీంతో 60 మీటర్ల దూరం నుంచి రోడ్డుపై చారను పెట్టుకుంటూ వెళ్లి కారును ఢీకొని మరొక 10మీటర్లు రోడ్డు కిందకు తోసుకు పోయింది. ఇదే ప్రదేశంలో 3 రోజుల క్రితం ఒక లారీ డ్రైవరు పోలీసులను చూసి సడెన్ బ్రేక్ వేయగా వెనుక వచ్చే కారు ఆ లారీని వెనుక నుంచి ఢీకొందని,సెటిల్‌మెంట్ చేసి పంపేశారని స్థానికులు చెప్తున్నారు. ఇదే ప్రదేశంలో గత నెల రోజుల్లో ఇది మూడో ప్రమాదమని అంటు న్నారు. రాత్రి వేళల్లో గస్తీ అంటూ లారీల వద్ద వసూళ్ల కోసం ఇక్కడే కాపు కాస్తుంటారు. ఒక్క సారిగా పోలీసులు కనబడడంతో లారీ డ్రైవర్లు కంగారు పడుతున్నారు. తనిఖీ వారికి డబ్బులు ఇవ్వడం కోసం కొందరు లారీ డ్రైవర్లు ఉన్న పళంగా బ్రేకును నొక్కి రోడ్డు వారకు నిలుపుతు న్నారు. ఆ సమయంలో వెనుక వచ్చే వాహనా లు కంట్రోల్ కావడం ఇబ్బందవుతోంది. ఈ పరిస్థితుల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రహదారి ఆర్ అండ్ బీ పరిధిలోకి వస్తుంది. గామన్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డుగా పిలుస్తారు. కొవ్వూరు నుంచి దివాన్ చెరువు వరకూ 14 కిలోమీటర్లు ఉంటుంది. ఇటీవల పాస్టర్ ప్రవీ ణ్ మృతిచెందిన ప్రదేశం ఇప్పుడు ప్రమాదం జరిగిన ప్రదేశానికి కిలోమీటరు మాత్రమే ఉం టుంది. ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నా నలు గురు చనిపోయే వరకూ యంత్రాంగం కళ్లు తె రవకపోవడంపై ప్రజాగ్రహం వ్యక్తమవుతోంది.





అమలాపురం-నవభూమి :ప్రతీ సమస్యకు తప్పక పరిష్కారం లభిస్తుందని భరోసా అధికారులు కల్పించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సూచించారు.

# జీఆర్ఎస్‌లో 211 అర్జీలు స్వీకరణ

కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, జిల్లా రెవెన్యూ అధికారి బీఎల్ఎన్ రాజకుమారి, సమగ్రశిక్ష కోఆర్డినేటర్ జి.మమ్మి, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, డీఎల్డీవో రాజేశ్వరరావు, ఎస్డీసీ పి.కృష్ణమూర్తి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వారి నుంచి 211 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంతోపాటు సంక్షేమం, అభివృద్ధిపరంగా వచ్చే ప్రతీ అర్జీని నాణ్యతగా పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్య సాధనలో ప్రజా సమస్యల పరిష్కారమే తొలిమెట్టు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పీజీఆర్ఎస్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించారన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 27న అధికారులతో మాస్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. 29న రైతులతో ర్యాలీ నిర్వహిస్తామన్నారు.

## స్ట్రాంగ్‌మెన్‌గా పవన్... స్ట్రాంగ్ ఉమెన్‌గా వందన



అమలాపురం-నవభూమి :ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్-2025 పోటీలు సోమవారం ముగిశాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం సర్‌సీవీ రామన్ స్కూలు ప్రాంగణంలో నిర్వహించిన ఈ పోటీల్లో పలు విభాగాల్లో గెలుపొందిన 24 మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక చేసినట్టు అమలాపురం హెల్త్ అండ్ ఫిట్‌నెస్ జిమ్ కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. హెల్త్ అండ్ ఫిట్‌నెస్ జిమ్, స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల స్థాయిలో కాకినాడ జిల్లా కరప మండలం గొర్రిపూడికి చెందిన ఎం.జగన్ స్ట్రాంగ్‌మెన్ విన్నర్‌గా నిలవగా రన్నర్‌గా కె.శివకుమార్ (కాకినాడ)లు నిలిచి షీల్డులు అందుకున్నారు. స్ట్రాంగ్ ఉమెన్ విన్నర్‌గా అమలాపురానికి చెందిన అంతర్జాతీయ క్రీడాకారిణి పి.వందన నిలవగా, రన్నర్‌గా రామచంద్రపురానికి చెందిన బి.అఖిల నిలిచారు. స్ట్రాంగ్ మాస్టర్ విన్నర్‌గా డి.నాగేశ్వరరావు (ద్రాక్షారామం), రన్నర్‌గా బి.అప్పన్న (అమలాపురం)లు షీల్డులు అందుకున్నారు. పవర్ లిఫ్టింగ్ పోటీల టీమ్ చాంపియన్ షిప్‌ను కాకినాడ దక్కించుకోగా రన్నర్‌గా అమలాపురం జట్టు నిలిచింది. ఈ పోటీల్లో వివిధ విభాగాల్లో గెలుపొందిన 24 మంది క్రీడాకారులను జూన్‌లో ఒంగోలులో జరిగే రాష్ట్రస్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక చేశారు. ఆయా పోటీల విజేతలకు నిర్వాహకులు యెనుముల కృష్ణపద్మరాజు, ఆశెట్టి ఆదిబాబు, సూదా గణపతి, రవణం వేణుగోపాల్, దొమ్మేటి వెంకటరమణ, చిక్కం రాజబాబు, డాక్టర్ కొప్పుల నాగమానస షీల్డులు,పతకాలందించారు.

## 31న ముమ్మిడివరంలో సీఎం పర్యటన

ముమ్మిడివరం-నవభూమి :రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 31న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జి ల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. బంగారు కుటుంబం కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం, పలు శంకుస్థాపనలు చేయనున్నారు. సీఎం పర్యటనకు సంబంధించి ఏర్పాట్లపై సోమవారం జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, ఎస్పీ బి.కృష్ణారావు, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్ సమీక్షించారు. ముమ్మిడివరం మండలం సీహెచ్.గున్నేపల్లిలోని ఓఎన్జీసీ స్థలాన్ని ముఖ్యమంత్రి హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం హెలిప్యాడ్ ఏర్పాటుకు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాకు వివరాలు వివరించారు. 31న ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలతో పాటు పురోగతిలో ఉన్న పలు కార్యక్రమాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలన చేయనున్నట్టు పరిశీలించారు. కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలో ప్రభుత్వం, దాతలు, ప్రజల భాగస్వామ్యంతో జిల్లా స్థాయిలో ప్రారంభించే పీ4 కార్యక్రమ సభ, బహిరంగ వేదిక ఏర్పాట్లను అధికారుల బృందం పరిశీలించింది. చెయ్యేరు సభావేదిక సమీపంలోని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా రూ.9లక్షల 80వేలతో చేస్తున్న పూడికతీత, చెరువు అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. చెరువు పూడికతీత, అభివృద్ధి పనులను సీఎం నిశితంగా పరిశీలించనున్నట్టు కలెక్టర్ వివరించారు. చెయ్యేరు గ్రామ అభివృద్ధి, గ్రామంలో వివిధ ప్రభుత్వ పథకాల అమలుతీరు, భౌగోళిక విస్తీర్ణం, జనాభా తదితర వివరాలను సేకరించి సిద్ధంగా ఉంచాలని జిల్లా పంచాయతీ అధికారిణి శాంతలక్ష్మిని ఆదేశించారు. ఏర్పాట్లకు సంబంధించి వివిధ శాఖల అధికారులకు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ముఖ్యమంత్రి సీహెచ్.గున్నేపల్లిలోని ఓఎన్జీసీ సైట్‌లో హెలికాప్టర్ ల్యాండింగ్ అయిన తరువాత అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో చెయ్యేరు చేరుకోనున్నట్టు సమాచారం. పరిశీ లనలో ఆర్అండ్‌ఎంబీ ఎస్ఈ బి.రాము, పంచాయతీరాజ్ ఎస్ఈ పి.రామకృష్ణారెడ్డి, ఆర్డీవో కె.మాధవి, నాయకులు దాట్ల రాజేష్, చెల్లి అశోక్, ఎంపీడీవోలు శ్రీవెంకటాచార్య, వెంకటాచలం, తహశీల్దార్ సునీల్‌కుమార్, డిప్యూటీ తహశీల్దార్ గోపాలకృష్ణ, సీఐ ఎం.మోహన్‌కుమార్, ఎస్ఐ డి.జ్వాలాసాగర్,ఏపీవో చంద్రమోహన్ ఉన్నారు.

## సాగునకు సానుకూలం

ఒంగోలు-నవభూమి :జిల్లాలో ఈ ఏడాది వాతావరణం పూర్తిగా మారింది. ప్రధానమైన వేసవి సమయంలోనూ వాన జోరు కనిపించింది. దీంతో సాగుకు సానుకూల వాతావరణం ఏర్పడింది. ఏడాది మొత్తం మీద రోహిణి కార్తెలో ఎండల తీవ్రత అధికంగా ఉంటుంది. అలాంటిది ఈసారి పూర్తి భిన్నమైన పరిస్థితి నెలకొంది. రోహిణి ఆదివారం ప్రవేశించింది. అయినప్పటికీ గరిష్ఠ ఉష్ణోగ్రతలు 37 డిగ్రీలకు మించలేదు. జిల్లాలో వార్షిక సగటు వర్షపాతం 841.50 మి.మీ కాగా మేలో 53.0 మి.మీ ఉంటుంది. అందులో ఈనెలలో ఇప్పటి వరకూ 42 మి.మీ కురవాల్సి ఉండగా 80.6 మి.మీ వర్షపాతం నమోదైంది. ప్రత్యేకించి కొన్ని మండలాల్లో రెట్టింపు కురిసింది. సాధారణంగా ఈ నెలలో నామమాత్రమే జల్లులు మాత్రమే ఈనెలలో పడే గిద్దలూరు, రాచర్ల మండలాల్లో మూడు రెట్లకుపైన అధికంగా పడింది. పెద్దారవీడు, మార్కాపురం, దోర్నాల, కొండపి మండలాల్లో రెండు రెట్లకు పైన కురిసింది. తర్లుబాడు, సింగరాయకొండ, తాళ్లూరు, కనిగిరి, పామూరు, దొనకొండ, ఎన్‌జీ పాడు, త్రిపురాం తకంలలో నూరుశాతం అధికంగా ఉంది. సంతనూతలపాడు, వైపాలెం, పొదిలి, మర్రి పూడి, కురిచేడు, కొత్తపట్నం, జరుగుమల్లి తదితర మండలాల్లోనూ మంచి వర్షాలు పడ్డాయి. అర్ధవీడు, హెచ్‌ఎంపాడు, సీఎస్‌పురం తప్ప అన్ని మండలాల్లోనూ ఎంతో కొంత అధికంగానే వర్షపాతం నమోదైంది.



# రిజర్వాయర్ పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి





బాపట్ల - నవభూమి : కొరిశపాడు రిజర్వాయర్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. యర్రం చినపోలి రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పురోగతిపై మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ నుండి 1.33 టీఎంసీలతో బాపట్లలో 20వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే లక్ష్యంతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కొరిశపాడు రిజర్వాయర్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్దేశించిందని, వాటికి సంబంధించిన పనులపై ఆయన సంబంధిత ఇంజనీర్లను ఆరా తీశారు. రిజర్వాయర్ పనులలో మిగిలిన పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. కొరిశపాడు రిజర్వాయర్ లో మిగిలిన పనులను పూర్తి చేయుటకు కావలసిన నిధుల కొరకు ప్రతిపాదన పంపించడమైనదని, అందులో భూ సేకరణకు 6.65 కోట్లు మంజూరు చేశారని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ మంజూరు చేసిన మొత్తంలో రైతులకు చెల్లించాల్సిన 3.6 ఎకరాలకు సంబంధించి , ఫీడర్ కెనాల్ పనులకు గాను కావాల్సిన 41 ఎకరాల భూమి కొనుగోలుకు సరిపోతాయని ఆయన జిల్లా కలెక్టర్ వివరించారు. భూ సేకరణకు సంబంధించిన బకాయి బిల్లుల చెల్లింపుకు సత్వర చర్యలు తీసుకోవాలని గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్ట్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రిజర్వాయర్ పనులు కొరకు ప్రభుత్వం రెండు కోట్ల నిధులు మంజూరు చేసిందని, ఈ పనులను చేయుటకు తూర్పుపాలెం,పెద్దూరు గ్రామస్తులు నిరాకరిస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి ఇంజనీర్లు తీసుకువచ్చారు. తూర్పు పాలెం, పెద్దూరు గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి రిజర్వాయర్ వలన కలిగే ప్రయోజనాలను వివరించి,ప్రభుత్వం విడుదల చేసిన నిధుల మేరకు పనులు చేయుటకు అనుమతివ్వాలని, వారికి నచ్చజెప్పి, ఒప్పించాలని చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు జలాశయ ముంపు ప్రాంత ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్ ముంపు ప్రాంతాల గురించి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆరా తీశారు. బాపట్ల జిల్లాకు సంబంధించి పూర్తిగా ఒక గ్రామం పాక్షికంగా 5 గ్రామాలు ముంపుకు గురయ్యాయని అధికారులు జిల్లా కలెక్టర్ వివరించారు. ముంపు గ్రామ ప్రజలందరూ ఆయా గ్రామాలను ఖాళీ చేసి వారికి కేటాయించిన ప్రదేశానికి తరలి వెళ్లారా లేదా అనే విషయంపై ఆయన ఆరా తీశారు. వారిలో కొంతమంది అదే ప్రాంతంలో ఉన్నారని, మరి కొంతమంది కొత్త ప్రాంతానికి తరలి వెళ్లారని అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కొత్త ప్రాంతాలకు తరలి వెళ్లిన ప్రజలకు మౌలిక వసతుల కల్పనపై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతానికి నష్ట పరిహారంగా ప్రజలకు ఇచ్చిన భూములపై పూర్తి హక్కు కల్పించే విధంగా ప్రతిపాదనలు తయారు చేయాలని కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు ప్రత్యేక ఉప కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొత్త ప్రాంత ప్రజలకు స్మశానవాటికలకు సంబంధించి భూ సేకరణ పనులు చేపట్టాలని తాసిల్దార్లను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు ప్రత్యేక ఉప కలెక్టర్ సిహెచ్ విజయ జ్యోతి కుమారి, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జె. శ్రీహరి, ఎం రవి, డిఇ లు ఏఈలు మరియు తదితరులు పాల్గొన్నారు.

### ఆపరేషన్ కగార్ పేరుతో

# ఆదివాసీలపై జరుగుతున్న దాడులు ఆపివేయాలి




బాపట్ల-నవభూమి : ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై జరుగుతున్న దమనకాండకి నిరసనగా బాపట్ల పట్టణంలోని డాక్టర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఆపరేషన్ కగార్ పేరుతో దళిత ఆదివాసీలపై జరుగుతున్న బుటకపు దాడులు ఆపాలన్నారు. సమాజంలో ప్రజలు సరియైన ఆదాయం లేక, ఉపాధి లేక, ఆరోగ్య సౌకర్యాలు లేక, విద్యా సౌకర్యాలు లేక, అనేక సమస్యలతో సతమత మవుతుంటే, పట్టించుకోకుండా ఉద్యమిస్తున్న ప్రజలపై కేంద్రం దాడి చేస్తున్నదన్నారు. తరతరాలుగా అడవులలో ఉంటూ అడవులను కాపాడుతూ, వాటిపైనే ఆధారపడి జీవించే ఆదివాసీలపై కగార్ పేరుతో, మావోయిస్టుల ఏరివేత పేరుతో చేస్తున్న దమనకాండని నిలిపివేసి, మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.నల్లమడ రైతు సంఘం సభ్యులు ప్రొపెసర్ విజయకుమార్ మాట్లాడుతూ భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని, అతి పెద్ద లిఖిత రాజ్యాంగమని, కేంద్రం ఆదివాసీలపై చేస్తున్న కగార్, పూర్తిగా రాజ్యాంగ విరుద్ధము చట్ట ఉల్లంఘన అన్నారు. కేంద్ర గృహమంత్రి షా, అధికారులు చట్టరీత్యా నేరస్థులేనని, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం వీరిపై కేసుపెట్టి విచారణ చేయాలన్నారు. త్రిపుర రాష్ట్ర గిరిజనులు, అప్పటి ప్రధాన కార్యదర్శి శంకరన్‌తో, పోలీసులు, అటవీ అధికారులు మా ప్రాంతానికి రాకుండా చేయడమే మీరు మాకు చేయగల గొప్ప సాయమన్నారంటే, ఈ అధికారుల హింసకి, దౌర్జన్యానికి ఆదివాసీలు ఎంతగా గురయ్యారో దండకారణ్య, మధ్య భారత ఆదివాసీలు మావోయిస్టులు మేలు చేసేవారన్నారు. పోలీసులు, అధికారులు కీడు చేసేవారని అనుభవంలో తెలుసుకోడం వలనే, మావోయిస్టుల మార్గదర్శకత్వంలో దాదాపు 150 గ్రామాలు జనతన రాజ్యం ఏర్పరచుకొని, ఉమ్మడి వ్యవసాయంతో, దేశంలో ఎక్కడాలేని విధంగా ఆహార భద్రత ఏర్పరచుకున్నారన్నారు. మన గ్రామాల అభివృద్ధికి ఒక మంచి నమూనా వాటిని నాశనం చేయడానికి, అడవుల్ని పూర్తిగా బడా వ్యాపారుల దోపిడీకి అప్పగించడానికే కగార్ తక్షణమే ఆపాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక తరుపున డిమాండ్ చేశారు. జస్టిస్ చంద్ర కుమార్ నేతృత్వంలో ఏర్పడిన పీస్ కమిటీ మధ్యవర్తిగా మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని కోరుతున్నామన్నారు. 40 సంవత్సరాలుగా, మెరుగైన సుఖ జీవనాన్ని త్యాగం చేసి, ప్రజా సేవలోనే అమరులయిన కామ్రేడ్ నంబాల కేశవరావు, సజ్జా నాగేశ్వరరావు, యితరులకి గౌరవంగా వీడ్కోలు పలికే అవకాశాన్ని కూడా బంధుమిత్రులకు నిరాకరిస్తున్న అమానుష ప్రభుత్వ చర్యల్ని ఖండిస్తూ, పార్థివ దేహాల్ని తక్షణమే బంధులకప్పగించాలని డిమాండ్ చేశారు.సీపీయం నాయకులు కొండయ్య మాట్లాడుతూ ఆదివాసీ పరిరక్షణ చట్టాల్ని ఉల్లంఘిస్తూ, అటవీ సంపదను పూర్తిగా దేశ విదేశీ కార్పొరేట్లకు అప్పగించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ మొదలెట్టారని, మావోయిస్టులపై యుద్ధం పేరుతో ఆదివాసీల్ని అడవుల నుంచి పారదోలడమే ధ్యేయమన్నారు. ఈ చట్టవిరుద్ధ అమానుషాన్ని, అక్రమ యుద్ధాన్ని ఆపివేయాలన్నారు. బియస్పి జిల్లా అధ్యక్షుడు గుదే రాజారావు నక్సల్కెట్లు కూడా మనదేశ ముద్దుబిడ్డలని, వారిని చంపేస్తామని కేంద్ర ప్రకటన రాజ్యాంగ విరుద్ధమన్నారు. కగార్ దాడిని ఆపి, ఆదివాసీల జీవించే హక్కుని కాపాడటానికి మావోయిస్టులతో చర్చలు జరపాలని విజ్ఞప్తి చేశారు. జైభీమ్ రావు భారత్ పార్టీ నాయకులు వినయకుమార్ సమస్యలపై ప్రజల ఆందోళనల్ని ప్రక్కదారి పట్టించడానికి, దేశ సంపదల్ని కార్పొరేట్ల పరంచేయడానికే కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల పేరుతో ఆదివాసీలపై చేస్తున్న దమనకాండ దుర్మార్గమన్నారు. ఆపరేషన్ కగార్ తక్షణమే ఆపి చర్చలకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ముప్వ పల్లవి, కోలా శరత్, ముప్వల రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ సబ్- రిజిస్ట్రార్ కార్యాలయం 1% దందా..

◆ లక్షకు వెయ్యి రూపాయిలు ఇవ్వాల్సిందే ◆ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో దందా తలపిస్తున్న రిజిస్ట్రార్-2

◆ కక్షిదారులు సమాచార హక్కు చట్టం వినియోగించుకోవాలంటే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆ బోర్డే కనపడదు




కృష్ణాజిల్లా గుడివాడ 27నవభూమి : :డాక్యుమెంట్ రైటర్స్ కు ఆఫర్ ఇస్తున్న రిజిస్ట్రార్-2. ఎలాంటి డాక్యుమెంట్ అయినా పర్లేదు మనది మనకి ఇస్తే చాలు.వన్ పర్సెంటేజ్ ఇవ్వకపోతే చేసేది లేదు. ప్రస్తుతం గుడివాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రెండొవ రిజిస్ట్రార్ గా పని చేస్తున్న మొదట వేరే శాఖలో సేవలు అందించి ఇందులో వచ్చారు. పూర్వార్జిత రిజిస్ట్రేషన్లకు అరకొర డాక్యుమెంట్లు తక్కువ అయినా పర్వాలేదు డబ్బు పెడితే చేసేస్తారు. పది లక్షల రూపాయల లోపు ఎంత విలువ డాక్యుమెంట్ అయినా ఎనిమిది వేలు ఫిక్స్డ్ రేట్స్ అని చెప్తున్నారు..ఇది కాక ఆఫీస్ స్టాఫ్ కి ఐ అకౌంట్ అని 0.2 పర్సెంట్ వసూళ్లు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ అయ్యి డాక్యుమెంట్ తీసుకొనే సమయానికి స్టాంప్ వేయాలంటే అటెండర్ కి ఐదు వందలు ఇచ్చి తీసుకోవాలి.. పది లక్షలు పైబడిన డాక్యుమెంట్ కి తప్పని సరిగా 1% ఇవ్వాలిసిందే అంటూ రోజుకు సగటున సుమారు పది రిజిస్ట్రేషన్లు అయినా పది పదులు లక్ష రూపాయలు రిజిస్ట్రార్ అవినీతి ఆదాయం. కొందరు అప్పుల కోసం బ్యాంక్ లోన్స్ కి వెళ్లి తనఖా రిజిస్ట్రేషన్లకు కూడా లోన్ అమౌంట్ ను బట్టి డబ్బులు ఇవ్వాల్సిందే అంటూ హుకుం లు జారీ చేస్తున్నారు. ఇక్కడికి రిజిస్టర్2 వచ్చి కలెక్షన్ కింగ్ అయ్యారని రిజిస్ట్రార్ కార్యాలయం రంకెలు వేస్తోంది. విజయవాడ పడమట రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏ డాక్యుమెంట్ ని అడిగినా రిజిస్ట్రార్ 2 ఎంత పద్ధతి గల వారో చెప్తాయి. పడమట నుండి ఇక్కడ బదిలీ పై వచ్చిన రిజిస్ట్రార్ 2 కార్యాలయంలో నిర్వహణ మొత్తం బాధ్యతలు తీసుకుని నడుపుతున్నారు.పడమట నుండి కొందరు ప్రైవేట్ వ్యక్తులను నియమించుకుని డబ్బులు లావాదేవీలు అంతా వారితోనే మాట్లాడే విధంగా ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చే జీతం రిజిస్టర్2 గారికి స్టార్ హోటల్ లో టిప్ లాంటిదే అంటూ డాక్యుమెంట్ రైటర్స్ ఆవేదన చెందుతున్నారు. గుడివాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని రోజుకు అరవై స్లాట్స్ ఇవ్వడం జరిగింది. రిజిస్ట్రార్ వసూళ్ల దెబ్బకు ఈ మధ్య కాలంలో వారంలో రెండు మూడు రోజులు నిశ్శబ్ద వాతావరణం నెలకొంటున్నాయి. రిజిస్ట్రార్ 2 దెబ్బకు గుడివాడ చుట్టూ పక్కల ఉన్న కార్యాలయాలకు వెళ్లి రిజిస్ట్రేషన్లు పెట్టుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అవినీతి శాఖ కనీసం ఇటు తొంగి చూడకపోవడం గమనార్హం. కొన్ని ఏళ్ల నుండి అవినీతి నిరోధక శాఖ గుడివాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వైపు తొంగి చూడకపోవడంతో కక్షిదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పౌర సమాచారం హక్కు చట్టాన్ని వినియోగించుకొనే భాగ్యం లేదు. ఎందుకు అంటే అక్కడ గోడకి ఉండవలసిన బోర్డ్ పక్కన పడేసి ఉంటుంది. గతంలో సమాచార హక్కు చట్టం ద్వారా కొన్ని సమాచారాలు తీసుకుని అధికారులను నిలదీయడంతో బోర్డ్ శాశ్వతంగా పక్కకి పెట్టేశారు..కొందరు పత్రికా విలేకరులతో పరిచయం చేసుకుంటూ నాది గుడివాడ నేను గుడివాడ పురవీధుల్లో తిరిగాను. నా బ్యాక్ గ్రౌండ్ అంతా వేరే. రాజకీయ నాయకులు చుట్టాలు ఉన్నారని మెహర్బాని మాటలు చెప్తున్నారు.మీ లాంటి విలేకరులను చాలా మందిని చూశాను అంటూ వసూళ్లు చేస్తున్నారు.ఇక్కడ జరిగే తంతు అంతా జిల్లా రిజిస్ట్రార్ కి తెలిసినా మౌనం వహిస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..



## నేటి నుంచి పసుపు పండుగ



ఒంగోలు-నవభూమి :తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే మహానాడు వేడుక మంగళవారం నుంచి ప్రారంభంకానుంది. కడప నగర సమీపంలోని సీకేదిన్నె వేదికగా ఈనెల 29 వరకూ మూడు రోజులపాటు జరగనున్న పసుపు పండుగ కోసం అక్కడ అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. తొలుత రెండు రోజులు ప్రతినిధుల సభలు, మూడో రోజు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ప్రతినిధుల సభలో టీడీపీ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, విభిన్నవర్గాల ప్రజా సమస్యలు, జాతీయ, రాష్ట్రస్థాయిలో వివిధ అంశాలపై పార్టీ విధివిధానాలు తదితర అంశాలపై చర్చించనున్నారు. ఈ రెండ్రోజులు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల నుంచి పరిమిత సంఖ్యలో నాయకులు పాల్గొంటారు. ప్రతినిధుల సభకు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిల నేతృత్వంలో సగటున ఒక్కో నియోజకవర్గం నుంచి 250 మంది వంతున సుమారు 2వేల మంది వరకూ నాయకులు జిల్లా నుంచి హాజరవుతున్నట్లు పార్టీవర్గాల సమాచారం. అలాగే మహానాడు ముగింపు రోజైన 29వతేదీన కడపలో భారీ బహిరంగ సభను టీడీపీ నిర్వహిం చనుంది. ఆ సభకు కూడా జిల్లా నుంచి వేలాదిగా పార్టీశ్రేణులు తరలివెళ్లనున్నారు. ప్రధానంగా పశ్చిమప్రాంతం నుంచి అధికంగా పార్టీ కార్యకర్తలు వెళ్లనున్నారు. అక్కడి ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు ఇందుకోసం బస్సులు, కార్లు, ఇతర వాహనాలను కూడా సిద్ధం చేశారు. అలాగే ఇతర ప్రాంతాల నుంచి సొంత వాహనాల్లోనూ భారీగానే శ్రేణులు వెళ్లే అవకాశం ఉంది. మొత్తంగా చివరిరోజు బహిరంగ సభకు జిల్లా నుంచి పాతికవేల మంది వరకూ వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. జిల్లాకు చెందిన మంత్రి డాక్టర్ స్వామి, ఇతర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతరత్రా కీలక నేతలంతా సోమవారం రాత్రికే కడప చేరుకున్నారు. మూడు రోజులు వారంతా అక్కడే ఉండనున్నారు. యువనేత దామచర్ల సత్య, ఎమ్మెల్యేలు ఉగ్రనరసింహారెడ్డి, అశోక్‌రెడ్డి వంటివారు ముందుగానే వెళ్లి అక్కడ ఏర్పాట్లలో భాగస్వాములయ్యారు.

## టీచర్ల బదిలీల్లో వాటికి ఎంతో ప్రాముఖ్యం

ఒంగోలు-నవభూమి :ఉపాధ్యాయుల బదిలీల్లో వారికి కేటాయిస్తున్న ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్లు ఎంతో కీలకం. కోరుకున్న స్థానాలు దక్కించుకోవాలంటే అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. న్యాయబద్ధంగా రావాల్సిన పాయింట్ల కోసం రాజీ పడకుండా ప్రయత్నించడంతోపాటు ఇతరులు అక్రమంగా పొందకుండా అడ్డుకోవాలి. లేకపోతే స్థానాలు పొందే విషయంలో అన్యాయం జరగడం ఖాయం. ఉద్దేశపూర్వకంగా కాకపోయినా అర్హత లేని కొందరు అవగాహన లేమితో పాయింట్ల కోసం తమకు వర్తించని అంశాలు దరఖాస్తుల్లో పొందుపర్చి ప్రయతిస్తున్నారన్న ఆరోపణలు ఉపాధ్యాయలోకం నుంచి వెల్లువెత్తుతున్నాయి. ఉదాహరణకు మాజీ సైనికోద్యోగులు స్వయంగా ఉపాధ్యాయులుగా పనిచేస్తుంటే వారికి ఐదు పాయింట్లు కేటాయిస్తారు. అదేవిధంగా ప్రస్తుతం సైనికోద్యోగులుగా పనిచేస్తున్న వారి స్పౌజ్‌కు ఐదు పాయింట్లు కేటాయిస్తారు. మాజీ సైనికోద్యోగుల స్పౌజ్‌కు మాత్రం ఎటువంటి పాయింట్లు రావు. అయితే ఒక మహిళా టీచర్ తన భర్త మాజీ సైనికోద్యోగి అని పేర్కొనడంతో మండల స్థాయిలో ఎంఈవో ఓకే చేసి ఐదు పాయింట్లు ఇచ్చారు. జిల్లాస్థాయిలో దరఖాస్తుల పరిశీలన సమయంలో దీనిపై అభ్యంతరం రావడంతో ఆ టీచర్‌కు ఆ ఐదు పాయింట్లు తొలగించారు. మరికొందరు కూడా అర్హత లేకపోయినా ఇదే విధంగా పాయింట్లు పొందారన్న ఆరోపణలు ఉన్నాయి.స్పౌజ్‌ల విషయంలో తిరకాసు స్పౌజ్ పాయింట్లలో కూడా కొంత తిరకాసు జరిగిందన్న విమర్శలు ఉన్నాయి. ఈ పాయింట్ల కోసం ఎటువంటి సర్టిఫికెట్ అప్‌లోడ్ చేసే అవసరం లేకపోవడంతో కొందరు అర్హత లేకపోయినా పొందారన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం భార్యభర్తలిద్దరూ రాష్ట్ర, కేంద్రప్రభుత్వ ఉద్యోగాలు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే వారు, ఎయిడెడ్, స్థానిక సంస్థల్లో పనిచేస్తున్న వారు, ప్రభుత్వ విద్యారంగ సొసైటీల్లో పనిచేసే వారికి మాత్రమే స్పౌజ్ పాయింట్లు కేటాయించమన్నారు. అయితే దరఖాస్తులోని ఇతర కాలమ్‌ను ఆసరా చేసుకొని ఆ కోటాలో కొందరు స్పౌజ్ పాయింట్లు పొందారన్న ఆరోపణలు ఉన్నాయి. కొందరు ప్రైవేటు ఉద్యోగులు, టీచర్లు, లెక్చరర్లు స్పౌజ్ పాయిట్లు పొందారన్న ఆరోపణలు ఉన్నాయి. 5/8 సంవత్సరాలు పూర్తయిన హెచ్‌ఎంలు, టీచర్లు మాత్రమే వినియోగించుకోవాల్సి ఉండగా కొందరు ఆ సమయం పూర్తికాకపోయినా వినియోగించుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దరఖాస్తు పరిశీలన పక్కాగా నిర్వహించి అక్రమార్కులను ఏరివేసి తమకు న్యాయం చేయాలని టీచర్లు కోరుతున్నారు.

## కడపలో కదం తొక్కేందుకు ఉత్సాహం

ఏలూరు-నవభూమి :పసుపు పండుగ స్వయంగా తిలకించాలన్న ఉత్సాహం తెలుగు తమ్ముళ్లలో ఉరకలెత్తుతోంది. కడప గడపకు వెళ్లి తెలుగుతేజం, పౌరుషం చూపించాలని ఆత్రుతతో ఉన్నారు. భారీ వర్షాలు పడతాయన్న భయంలేదు. మహానాడు జరిగే ప్రాంతం సుదూరం అని ఏ ఒక్కరిలోనూ జంకు లేదు. పల్లె, పట్టణం తేడా లేకుండా తెలుగు తమ్ముళ్లు అంతా సోమవారం ఉదయం నుంచే మహానాడుకు పయనమయ్యారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు కడపకు చేరుకుని తమ అప్పగించిన బాధ్య తలు నిర్వహిస్తున్నారు. కడపలో జరుగుతున్న మహానాడు విజయవంతం కావడానికి పార్టీ ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసింది. కడప దూరాభారమైనా యువ కార్యకర్తలు ఖాత రు చేయకుండా మహానాడుకు హాజరు కావాల్సిందేనన్న పట్టుదలతో ఉన్నారు. మంగళవారం నుంచి జరిగే ప్రతి నిధుల సభలో రాష్ట్రవ్యాప్తంగా పాతికవేల మంది హాజరవు తుండగా, ఉమ్మడి పశ్చిమ నుంచి మూడు వేల మంది మహానాడు ప్రాంగణానికి చేరారు.మహానాడు దారిలో పార్టీ శ్రేణులుమంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థ సారథి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలకొల్లు, నూజివీడు నియోజవర్గాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు మహా నాడుకు బయల్దేరారు. ఎక్కువ దూరం ప్రయాణించాల్సి ఉన్నందున సీనియర్ కార్యకర్తలంతా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసుకున్నారు. నూజివీడు నుంచి మూడు బస్సు లు బయల్దేరగా వందకు పైగా కార్లలో మరికొందరు వెళ్లను న్నారు. మంత్రులు రామానాయుడు, పార్థసారథి తమ నియోజకవర్గాల నుంచి కడపకు బయల్దేరే కేడర్‌కు ఎలాం టి సౌకర్యాలు అందుతున్నాయో ప్రత్యేక దృష్టిపెట్టారు. పొలిట్ బ్యూరో సభ్యుడు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్య నారాయణ తన నియోజకవర్గం నుంచి కేడర్ కడపకు చేరు కునేలా జాగ్రత్తలు తీసుకున్నారు.